www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
02 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:283

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## వరద బాధితులకు ఎస్ఆర్ఆర్ ఇన్ ఫ్రా చేయూత

- ఎమ్మెల్యే సీతక్కతో కలిసి వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎస్ఆర్ఆర్ బృందం
- బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

|2| లో



# అన్నాభావ్ సాఠేకు భారతరత్న ఇవ్వాలి

## మేం మద్దతు ఇస్తాం



### దళిత సాహిత్య చరిత్రలో ఆయన ఆద్యుడు
### అణగారిన వర్గాల కోసం అన్నాభావు గొంతెత్తిన సాఠే
### మహారాష్ట్ర పర్యటనలో సీఎం కేసీఆర్

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**

మహారాష్ట్ర యుగకవిగా, దళిత సాహిత్య చరిత్రలో ఆద్యుడిగా పేరొందిన అన్నాభావు సాఠే భరతమాత ముద్దు బిడ్డ అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రశంసించారు. అన్నాభావు సాఠేకు భారతరత్న ఇవ్వాలని, ఈ ప్రతిపాదనకు తెలంగాణ ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. అన్నాభావు సాఠే గొప్పతనాన్ని గుర్తించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నానని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్రలోని వాటేగావ్‌లో నిర్వహించిన అన్నాభావు సాఠే 103వ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాఠే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేసీఆర్

..మిగతా |2| లో



# తెలంగాణ సొమ్ముతో మహారాష్ట్ర రాజకీయాలా?



## జనం ప్రాణాలు పోతుంటే సీఎం కేసీఆర్ ఏం చేస్తున్నట్టు?

### వరదల్లో 40 మంది బలి .. 5 వేల కోట్ల నష్టం
### ప్రభుత్వం ఆదుకోదా? :టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల సొమ్ముతో మహారాష్ట్రలో రాజకీయాలు చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. జనం ప్రాణాలు పోతుంటే సీఎం కేసీఆర్ కు పట్టదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వరదల్లో 40 మంది బలి అయ్యారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 5 వేల కోట్ల నష్టం వాటిల్లితే ముఖ్యమంత్రి ఆదుకోవడం లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల ప్రాణాలు గాలికి వదిలేశారని అధికారిక లెక్కల ప్రకారం వరదల్లో 40 మంది చనిపోయారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ 20 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, వరదల వల్ల రూ. 5 వేల కోట్ల నష్టం సంభవించిందన్నారు. సీఎం కేసీఆర్ అఖిలపక్షాన్ని తీసుకుని ఢిల్లీ వచ్చి ప్రధాని మోదీ, హోంమంత్రిని కలిసి నిధులు విడుదల చేయమని అడగాలని సూచించారు.బీఆర్ఎస్ ఎంపీలు ఎందుకు పార్లమెంట్ కు వస్తున్నారో తెలియడం లేదని రేవంత్ రెడ్డి అన్నారు. చనిపోయిన వారికి రూ. 20 లక్షల పరిహారం ఇవ్వాలని, పంటలు నష్టపోయిన వారికి ఎకరాకు రూ. 20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందంటూనే రూ. 500 కోట్లు కేటాయించారని, వరదలతో రైతులు నష్ట పోతే కేసీఆర్ రాజకీయాలు చేయాల్సిన సందర్భం ఇదా? మానవత్వం ఉన్నవారు ఇలాంటి రాజకీయాలు చేస్తారా? అని ప్రశ్నించారు. తెలంగాణ సొమ్ముతో

..మిగతా |2| లో



# ఆర్టీసీ విలీనం మాదే విజయం

### సంస్థ ఆస్తులను కొల్లగొట్టాలని చూస్తే ఊరుకోం
### ప్రజలను కాపాడటంలో సర్కార్ విఫలం
### ప్రాజెక్టుల నిర్వహణకు రూపాయి నిధులు ఇవ్వలేదు
### సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
### గవర్నర్ కు వినతి పత్రం సమర్పించిన సీఎల్పీ బృందం

**హైదరాబాద్,విశాలభారతి:**

ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం కాంగ్రెస్ విజయమేనని, ఆర్టీసీ కార్మికుల కోసం కాంగ్రెస్ తరుపున సుదీర్ఘ పోరాటంచేశామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. ఒకవేళ రాష్ట్రప్రభుత్వం ఆర్టీసీ ఆస్తుల కోసమే విలీన ప్రక్రియ చేస్తే.. ఆస్తుల పరిరక్షణకు కాంగ్రెస్ ముందుంటుందన్నారు. మంగళవారం భట్టి విక్రమార్క నేతృత్వంలో సీఎల్పీ, కాంగ్రెస్ నేతల బృందం రాజ్ భవన్ లో గవర్నర్ తమిళ సై సౌందర రాజన్ ను కలిశారు. రాష్ట్రంలో వరదలు, వర్షాల వలన సంభవించిన నష్టాన్ని గవర్నర్ కు వివరించి వినతిపత్రం సమర్పించారు. వరద బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గవర్నర్ ను వారు కోరారు. అనంతరం మీడియాతో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలను కాపాడటంలో కేసీఆర్ సర్కార్ ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. భారీ వర్షాలు, వరదలు సంభవిస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినప్పటికీ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వణలో కేసీఆర్ సర్కార్ పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.తొమ్మిదేళ్ళుగా బీఆర్ఎస్ సర్కార్ మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వార్షిక నిర్వహణకు నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, దాని ఫలితంగానే వరదలు ముంచెత్తి ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. కాళేశ్వరం , సీతారామ ప్రాజెక్టుల నిర్మాణం ఆశాస్త్రీయంగా జరగడం వలనే అనేక ప్రాంతాలు ,గిరిజన గూడేలు ముంపునకు గురయ్యాయని అన్నారు. మున్నేరు , కిన్నెరసాని నదులపై నిర్మించిన చెక్ డ్యాంలను ఇంజనీరింగ్ అధికారులు శాస్త్రీయంగా డిజైన్ చేసి ఉంటే ప్రస్తుత వరదల వలన ఇంత నష్టం జరిగి ఉండేది కాదన్నారు. ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగాన్ని కేసీఆర్ సర్కార్ రాజకీయాల కోసం వాడుకుంటుందని ఆయన ఆరోపించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక విమానాల్లో ప్రతినిధులను ప్రగతి భవన్ తీసుకురావడంలో ఉన్న శ్రద్ధ వరద బాధితులను ఆదుకోవడంలో సిఎం కేసీఆర్ కు లేదని ఆయన మండిపడ్డారు. వరదల్లో చిక్కుకున్న తమ నియోజకవర్గాలకు రెస్క్యూ టీమ్ లను పంపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పోడం వీరయ్య, సీతక్క, శ్రీధర్ బాబు చేసిన అభ్యర్థనను సిఎం కేసీఆర్ పట్టించుకోలేదని భట్టి దుయ్యబట్టారు. భద్రాచలం నుంచి ఆదిలాబాద్ వరకు ఏజెన్సీ గిరిజన ప్రాంతాలు గోదావరి వరదలతో నీటి మునిగాయని, వరదల్లో ప్రజలను

..మిగతా |2| లో

# బిల్లులు తిప్పిపంపడం నా ఉద్దేశ్యం కాదు

**- గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్**



**విశాలభారతి,హైదరాబాద్:** తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం ముఖ్యమైన బిల్లుల విషయంపై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ స్పందించారు. గవర్నర్ ఆ వ్యాఖ్యలను ఖండించారు. తాను కొన్ని బిల్లులను ఆమోదించానని, అసలు బిల్లులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో కారణం వివరించారు.

తాను తెలంగాణలో ఎవరికీ వ్యతిరేకం కాదని, అసలు బిల్లులను తిరస్కరించి, వెనక్కి పంపాలన్న ఉద్దేశం తనకు లేదన్నారు గవర్నర్. కావాలనే కొందరు తనమీద ఎందుకు విషం చిమ్ముతున్నారో అర్థం కావడం లేదని తమిళిసై అన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను, బాధలను చూసి చలించిపోయానని చెప్పారు. అతి త్వరలోనే వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తానని గవర్నర్ తెలిపారు.ఇప్పటికీ ప్రజలు పడుతున్న బాధలు తన కళ్ల ముందు కదలాడుతున్నాయని ఆమె వివరించారు. వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ప్రభుత్వం మరింత రక్షణ

..మిగతా |2| లో



### స్వార్థ ప్రయోజనాలతో ఆ పని చేస్తే

# ఆ భారం ప్రజలపైనే

**- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**ఏ పార్టీ అయినా.. తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తే దాని భారం ప్రజలే భరించాల్సి ఉంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విదేశీ వలసవాదులు పెట్టిన పేర్లను మారుస్తుంటే కొందరు ఇబ్బందిగా భావిస్తున్నారని విమర్శించారు. పరస్పర విశ్వాసం లేనిచోట అభివృద్ధి అసాధ్యమని వ్యాఖ్యానించారు. పుణె పర్యటనలో భాగంగా 'లోకమాన్య తిలక్ జాతీయ అవార్డు' స్వీకరించడంతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ.. కర్ణాటక, రాజస్థాన్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై విరుచుకుపడ్డారు. 'ఒకవైపు పుణె వేగంగా

..మిగతా |2| లో

# టెట్ నోటిఫికేషన్ విడుదల..

- రేపటి నుంచే దరఖాస్తుల స్వీకరణ
- టెట్ ఛైర్‌పర్సన్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన వెల్లడి




**హైదరాబాద్ ,విశాలభారతి:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ విడుదలైంది. రేపటి నుంచి ఈ నెల 16 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. సెప్టెంబరు 15న టెట్ పరీక్ష నిర్వహించనున్నారు. అదే నెల 27న టెట్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ మేరకు టెట్ ఛైర్‌పర్సన్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన వెల్లడించారు. పూర్తి వివరాల కోసం tstet.cgg.gov.inలో చూడాలని అధికారులు తెలిపారు. హాల్‌టికెట్లు వెబ్‌సైట్‌లో సెప్టెంబరు 9 నుంచి అందుబాటులో ఉంటాయని తెలిపారు. సెప్టెంబరు 15న ఉదయం తొమ్మిదిన్నర నుంచి పన్నెండు గంటల వరకు పేపర్ వన్.. మధ్యాహ్నం రెండున్నర నుంచి సాయంత్రం 5 వరకు పేపర్ టూ పరీక్ష జరగనుంది. సెప్టెంబరు 27న ఫలితాలు ప్రకటించనున్నట్లు నోటిఫికేషన్లో పేర్కొన్నారు. గత టెట్‌తో పోలిస్తే పరీక్ష ఫీజు వంద రూపాయలు పెంచి.. ఒక పేపర్ లేదా రెండు పేపర్లు రాసినా 400 రూపాయలుగా నిర్ణయించారు. రాష్ట్రంలో సుమారు 13,000 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర సర్కార్ సంవత్సరం క్రితమే ప్రకటించింది. కాగా, ఇటీవలే ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ మరోసారి నిర్వహించాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో విద్యాశాఖపై మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు.. సబితా ఇంద్రారెడ్డి, హరీశ్రావు, జగదీశ్రెడ్డి, సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ భేటీ అయ్యారు. ఉపాధ్యాయ నియామకాలు, మన ఊరు మన బడిపై చర్చించారు. టెట్ నిర్వహణకు కసరత్తు చేయాలని విద్యాశాఖకు మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.



### మెట్రో విస్తరణ నియోజక వర్గాల్లో

# సంబరాలు నిర్వహించాలి

- పార్టీ నాయకులకు కేటీఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్, విశాలభారతి:**రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బస్సు డిపోల ముందర ఆర్టీసీ కార్మికులతో కలిసి సంబరాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో వీఆర్ఏ, ఆర్టీసీ కార్మికులతో ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యేలకు, నియోజకవర్గ ఇంఛార్జ్లకు కేటీఆర్ సూచించారు. కేవలం ఉద్యోగుల పట్లనే కాకుండా అనాథలందరినీ ఒక పాలసీ కిందకు తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయమని కేటీఆర్ అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు సంతోషించతగ్గ విషయమని తెలిపారు. ఉద్యోగుల డిమాండ్లను ప్రస్తుతం నెరవేరుతున్నందన సంబరాలు ప్రతి నియోజక వర్గంలో చేయాలని సూచించారు. రాష్ట్ర రాజధానిలో ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 415 కిలోమీటర్లకు విస్తరించేలా భారీ ప్రణాళికను రూపొందించేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని.. ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కేటీఆర్ సూచించారు. మెట్రో విస్తరణ జరగనున్న నియోజకవర్గాల్లో స్థానిక పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలన్నారు. మెట్రో విస్తరణ పూర్తయితే హైదరాబాద్ చుట్టుపక్కలున్న సుదూర ప్రాంతాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతాయన్న విశ్వాసాన్ని ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని

..మిగతా |2| లో

# తెలంగాణ సొమ్ముతో మహారాష్ట్ర రాజకీయాలా?

మొదటిపేజీ తరువాయి

మహారాష్ట్రలో రాజకీయాలు చేస్తున్నారని విర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లకుండా సిగ్గులేకుండా మహారాష్ట్రకు వెళ్లి పార్టీ ఫిరాయించిన వారికి కండువా కప్పుతున్నారన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వచ్చి వరద నష్టంపై కేంద్రానికి నివేదిక ఇవ్వాలన్నారు. కేంద్రం తెలంగాణను ఆదుకోకపోతే పార్లమెంట్‌ను స్తంభింపజేసి వరద సహాయం సాధిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



# అన్నాభావ్ సాఠేకు భారతరత్న ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి

ప్రసంగించారు. 'మహారాష్ట్ర గడ్డకు నా ప్రణామం. అణగారిన వర్గాల కోసం అన్నాభావు గొంతెత్తారు. సమస్యలను చూసి అన్నాభావ్ ఎప్పుడూ వెనక్కి తగ్గలేదు. వంచిత, పీడిత ప్రజల తరఫున అన్నాభావ్ నిలిచారు. అన్నాభావు సాఠే గొప్పదనాన్ని రష్యా దేశం గుర్తించింది. కానీ మన దేశం గుర్తించలేకపోయింది. సాఠేను మన దేశం పట్టించుకోలేదు. రష్యా ప్రభుత్వం అన్నాభావ్‌ను పిలిపించి సత్కరించింది. అన్నాభావ్ సాఠేను లోక్‌షాహెర్ బిరుదుతో సత్కరించారు. రష్యాలోని గ్రంథాలయాల్లో అన్నాభావ్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. రష్యా కమ్యూనిస్ట్ నేత మ్యాక్సిమ్ గోర్కి నవల 'మా' ప్రపంచ ప్రసిద్ధి చెందింది. 'మా' అనే నవల వివిధ భాషల్లో అనువాదం జరిగి ప్రతి దేశంలో అందుబాటులో ఉంది. రష్యా ప్రభుత్వం అన్నాభావ్‌ను భారత మ్యాక్సిమ్ గోర్కి అని ప్రశంసించింది. అన్నాభావ్ రచనలు మరాఠీలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అన్నాభావు సాఠే రచనల పట్ల ఇప్పటికైనా మహారాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. ఆయన చరలను ఇతర భాషల్లోకి అనువదించాలి. అన్నాభావ్ రచనలు ఏ ఒక్క వర్గానికి పరిమితం కాదు.. సార్వజనీనం. అన్నాభావ్ రచనలతో ప్రపంచానికి విజ్ఞానం లభిస్తుంది. మాతంగ్ సామాజిక వర్గానికి మహారాష్ట్ర రాజకీయాల్లో సముచిత స్థానం దక్కలేదు. మాతంగ్ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ తరపున సముచిత స్థానం కల్పిస్తామని' కేసీఆర్ స్పష్టం చేశారు.

# ఆర్టీసీ విలీనం మాదే విజయం

మొదటిపేజీ తరువాయి

పరామర్శించాల్సి సిఎం కేసీఆర్ మహారాష్ట్ర టూర్ కు వెళ్ళడమేమిటని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మహారాష్ట్ర ఉన్న నాయకుల కోసం విమానాలను పంపించిన సీఎం కేసీఆర్ కు వరద బాధితులను ఆదుకునేందుకు హెలికాప్టర్లను పంపించలేకపోయారని ఆయన దుయ్యబట్టారు. రాజకీయల కోసం వెంపర్లాడే కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కాంగ్రెస్ పార్టీ విజయమని భట్టి చెప్పారు. ఆర్టీసీ ప్రజల ఆస్తి అని, ఆర్టీసీకి అనేక ఆస్థులను సమకూర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ప్రభుత్వ ఆస్థులను అమ్మితే చూస్తూ కూర్చోమని ఆయన హెచ్చరించారు. రోడ్డు మీదకు వచ్చి ప్రభుత్వ ఆస్థులను కాపాడతామని ఆయన అన్నారు. 1978 సంవత్సరంలో ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలో ఇంటికో దీపం ఊరికో బస్సు నినాదంతో ఊరూరికి బస్సులను వేయించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. గవర్నర్ ను కలిసి కాంగ్రెస్ నేతల్లో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, మాజీ ఎంపీలు మల్లు రవి, అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తదితరులు ఉన్నారు

## స్వార్థ ప్రయోజనాలతో ఆ పని చేస్తే
# ఆ భారం ప్రజలపైనే

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి చెందుతోంది. మరోవైపు.. బెంగళూరులో ప్రస్తుతం ఏం జరుగుతోందో చూస్తున్నాం. బెంగళూరుతోపాటు రాష్ట్ర అభివృద్ధికి నిధులు లేవని కర్ణాటక ప్రభుత్వం స్వయంగా అంగీకరించింది. పెద్ద పెద్ద వాగ్దానాలు ఇచ్చి ఆ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాజస్థాన్‌లోనూ అదే పరిస్థితి. అక్కడ అప్పులు పెరుగుతున్నాయి. అభివృద్ధి నిలిచిపోయింది. ఏ పార్టీ అయినా.. తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తే దాని భారం ప్రజలపైనే పడుతుంది' అని రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పాలనను ఉద్దేశించి ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. అవార్డు స్వీకరించిన సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'మీడియా స్వేచ్ఛ ప్రాధాన్యాన్ని తిలక్ అర్థం చేసుకున్నారు. స్వాతంత్ర్య పోరాట పంథానూ మార్చారు' అని పేర్కొన్నారు. ఇదే వేదికపై ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మాట్లాడుతూ.. దేశంలో తొలి సర్జికల్ స్ట్రైక్ ఛత్రపతి శివాజీ సమయంలో జరిగిందని చెప్పారు. శివాజీ మహారాజ్ ఎప్పుడూ ఎవరి భూమినీ లాక్కోలేదన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో రెండు శకాలు ఉన్నాయని.. ఒకటి తిలక్, రెండోది మహాత్మా గాంధీ శకమని తెలిపారు. ఎన్సీపీలో చీలిక అనంతరం పవార్, ప్రధాని మోదీలు సమావేశం కావడం ఇదే మొదటిసారి.

# బిల్లులు తిప్పిపంపడం నా ఉద్దేశ్యం కాదు

మొదటిపేజీ తరువాయి

కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నీట మునిగిన ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.రాష్ట్రంలో వరద ప్రభావంతో జరిగిన నష్టంపై ప్రభుత్వం నుంచి రిపోర్ట్ అడిగానని, అది రాగానే కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తానని తమిళిసై స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. వర్షాలపై కొన్ని పార్టీలు మెమోరాండం ఇచ్చాయని ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆదేశించారు. దీంతో పాటు బిల్లులు ఎందుకు తిరస్కరించానో కారణాలు చెప్పానని గవర్నర్ తమిళిసై తెలిపారు.

## మెట్రో విస్తరణ నియోజక వర్గాల్లో
# సంబరాలు నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

అన్నారు. ప్రజలు మరింత సౌకర్యవంతమైన రవాణా లభిస్తుందని పేర్కొన్నారు. మెట్రోల్లో ప్రయాణం ప్రజలకు సమయంతో పాటు భద్రత కూడా ఉంటుందని వెల్లడించారు. భారీ వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 కోట్ల ఆసరాగా ఉంటుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. వరద వల్ల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు కొట్టుకుపోయాయని.. మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలాయని గుర్తు చేశారు. వాటిని తక్షణమే పునరుద్ధరించాలని బీఆర్ఎస్ నాయకులకు ఆదేశించారు. వరద వల్ల నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలని.. ప్రభుత్వం తరుపున సౌకర్యాలను అందించాలని సూచించారు.





# వరద బాధితులకు ఎస్ఆర్ఆర్ ఇన్ ఫ్రా చేయూత

- ఎమ్మెల్యే సీతక్కతో కలిసి వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎస్ఆర్ఆర్ బృందం
- బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**విశాలభారతి- హనుమకొండ:**

హైదరాబాద్ కు చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ఫ్రా వరంగల్ వరద బాధితులకు చేయూతను ఇచ్చింది. భారీ వర్షాల కారణంగా నీట మునిగిన ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు అవసరమైన సాయం చేసింది. హనుమకొండ ఇందిరమ్మకాలనీ, నాగేంద్ర నగర్ కాలనీ, బట్టుపల్లిలో వరద బాధితుల సహాయార్థం 13 రకాల నిత్యవసర వస్తువుల సరుకులను ఆ సంస్థ ఎండి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ కటారి రమేష్ కంపెనీ ప్రతినిధులు పంపిణీ చేశారు. రియల్ ఎస్టేట్ రంగంలో అనతి కాలంలోనే ఎస్.ఆర్.ఆర్ ఫార్చ్యూన్ ఇన్ఫ్రా వేలాది కస్టమర్లకు చేరువై కస్టమర్లు ఊహించిన దానికంటే ఎక్కువ డెవలప్మెంట్ చేసి కస్టమర్స్ కు చేరువైనది. ఫార్చ్యూన్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ పీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ కటారి రమేష్ సేవా కార్యక్రమాలలో ముందు ఉంటూ ఆపత్కాలంలో సామాజిక సేవలతో అవసరమైన సాయాన్ని అందిస్తుంటారు. ఈ క్రమంలో కరోనా సమయంలోనూ నిత్యావసర సరుకులు, మద్యాహ్న భోజనాల్ను పంపిణీ చేసే సామాజిక బాధ్యతను చాటుకున్నారు. తాజాగా హనుమకొండలోని వరద బాధితులకు అండగా ఉంటూ చిరు సాయం చేసినట్లుగా తెలిపారు. ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ఫ్రా సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే సీతక్కతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అవసరమైన సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు చాలామంది సర్వం కోల్పోయారు. ఆపత్కాలంలో తోచిన సాయం చేయాలని ఉద్దేశంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లుగా తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ఫ్రా సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ఫ్రా బృందం. డాక్టర్ డి. కృష్ణ నాయక్, కె.పురుషోత్తమ రెడ్డి , మధుకర్ రెడ్డి, పి. రవిచంద్ర, కట్టారి కిషోర్, దశరథ రామ రెడ్డి, గోవింద్, మీడియా కోఆర్డినేటర్ జగన్, పాల్గొన్నారు.







# రాజ్యాధికారమే బీఎస్పీ అంతిమ లక్ష్యం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్
- అసైన్డ్ భూముల వేలంపై ఎస్సీ,ఎస్టీ ఎమ్మెల్యేలు కేసీఆర్ ను ఎందుకు ప్రశ్నించడం లేదు?




**అలంపూర్‌విశాల భారతి:** జనాభాలో 99 శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కాలన్నదే తమ పార్టీ అంతిమ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. అలంపూరు పట్టణంలోని బీఆర్ఎస్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన సోషల్ మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ముఖ్యమంత్రి పీఠంపై బహుజనుడిని కూర్చోబెట్టే లక్ష్యంతో వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో కేసీఆర్ దోపిడీ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అసైన్డ్ భూములను కేసీఆర్ బహిరంగ వేలం వేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఒక్కొక్క ఏకరాన్ని 15 కోట్లకు బడా కాంట్రాక్టర్లకు అమ్ముతూ, భూములు కోల్పోయిన రైతులకు మాత్రం 600 గజాల భూమి కేటాయిస్తుందని అన్నారు. 30 వేల ఎకరాల పేదల అసైన్డ్ భూములను బలవంతంగా గుంజుకుని బడా కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. పేదల రైతుల పొట్టకొట్టి ధనికులకు పంచుతున్నారని విమర్శించారు. దళితుల అసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకొని మార్కెట్ లో బహిరంగ వేలం వేస్తున్నా ఎస్సీ,ఎస్టీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని ప్రశ్నించకపోవడం సిగ్గుచేటన్నారు.కేసీఅర్ నియంత పాలనకు వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని,లేదంటే రాజకీయ సన్యాసం స్వీకరించాలని డిమాండ్ చేశారు. బహుజన ఉద్యమాన్ని బలహీనపరిచేందుకు కేసీఆర్ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.అలంపూర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే తుమ్మిళ్ల ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఆధిపత్య పార్టీలు అబద్ధపు హామీలిచ్చి డబ్బు,మద్యం పంచి గెలవాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే కేసీఆర్ దళిత బంధు,బీసీ బంధు,మైనారిటీ బంధు ప్రకటించి బహుజనుల ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎన్ని బంధులు ప్రవేశ పెట్టినా పేదల బ్రతుకుల్లో మార్పు రాదన్నారు.ఓట్లేసి గెలిపించిన పేదలకు సంక్షేమం ఆధిపత్య పాలకులకు పట్టదన్నారు. బహుజన మహనీయుల స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ను చిత్తుగా ఓడించి,కేసీఆర్ దుకాణాన్ని బంధు చేయాలన్నారు.తదనంతరం అలంపూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.బహుజన రాజ్యాధికార యాత్ర మానపాడు మండలం చందూరు,పల్లెపాడు, నారాయణపురంలో కొనసాగింది.

# వరద బాధిత కుటుంబాలకు టిటిడిపి చేయూత

- మృతుల కుటంబాలకు రు.10 వేల ఆర్థిక సహాయం.
- నిరాశ్రయులైన ప్రజలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ .
- నిత్యావసర సరుకుల వాహనాలకు తెలుగుదేశం జెండా ఊపి ప్రారంభించిన,టీటీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్.



**హైదరాబాద్- విశాల భారతి:**

భారీ వర్షాలతో వరద ముంపు ప్రాంతాల్లో నిరాశ్రయులైన ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.

ప్రకృతి విపత్తులో సర్వస్వం కోల్పోయిన బాధితులకు దుప్పట్లు, నిత్యావసర సరుకులను అందించి వారికి భవిష్యత్తుపై బరోసా కల్పించడమే తమ ఉద్దేశమమన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ నుండి రాష్ట్రంలోని వరద ముంపు ప్రాంతాలైన భూపాలపల్లి, ములుగు జిల్లాల బాధిత ప్రజలకు తెలుగుదేశం ఆధ్వర్యంలో పంపిణీ చేసే దుప్పట్లు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల వాహనాలను కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వరద ముంపుతో ములుగు జిల్లాలోని ఏటురు నాగరం మండలం కొండాయి, మాల్యల, పసర, దొడ్డంపి, భూపాలపల్లి జిల్లాలోని మొరంచపల్లి గ్రామాలు పూర్తిగా దెబ్బతిని ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందన్నారు. ఈ గ్రామాల్లో నిరాశ్రయులైన ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. టీడీపీ రాష్ట్ర నాయకులు రెండు బృందాలుగా ఏర్పడి స్థానిక నాయకులు, శ్రేణులతో కలిసి వరద ముంపు బాధిత ప్రజలకు 15 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నిత్యావసర సరుకుల్లో..దుప్పట్లు, బియ్యం, ఉప్పు,పప్పు,మంచి నూనె, మిరపకాయలు, చింత పండు ఉంటాయన్నారు. వరద ఉధృతిలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 వేల రూపాయలను అందించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం తెలుగుదేశం పార్టీ 15 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు.

**ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణ నష్టం తగ్గేది.**

ప్రభుత్వం స్పందించి ముందస్తు చర్యలు తీసుకోని ప్రజలకు గట్టిగా హెచ్చరికలు జారీ చేస్తే..ఈ లాంటి సమస్యలు అస్తి, ప్రాణ నష్టాలు జరిగేవి కావని కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. వరంగల్ జిల్లాలో భద్రకాళి చెరువు కట్ట తెగి నీటి బీభత్సం సృష్టించిందన్నారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం అంటే అది ప్రభుత్వ వైఫల్యం కారణంగా కాదా..? అని ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రభుత్వం ప్రజల పునరావాస కేంద్రాలకు తరలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆర్థిక సాయం అందించాలని కోరారు.ప్రాణ,అస్తి నష్టం జరిగిన కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం, తక్షణ సహాయం రూ.20 వేలు ఇచి వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్రమ శిక్షణ కమిటి సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ కార్యదర్శి కాసాని విరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జక్కిలి ఐలయ్య, అజ్మీరా రాజు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొల్కంపల్లి అశోక్, నల్లగొండ, జహీరాబాద పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి, పైడి గోపాల్ రెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి బిక్షపతి ముదిరాజ్, పుట్టి రాజు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

**ములుగు జిల్లాల్లో పర్యటించే టిడిపి బృందం..**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి కాసాని విరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఅజ్మీరా రాజు నాయక్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రవీంద్రా చారి.

**భూపాల పల్లి జిల్లా టిడిపి బృందం..**

తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోల్కంపల్లి అశోక్, జహీరాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పైడి గోపాల్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి.





# షెడ్యూల్డ్ ఏరియాల్లో చట్టాల అమలుపై దృష్టిసారించాలి

- **గిరి వికాసం పకడ్బందీగా అమలుకు ఆదేశం**
- **సీజనల్ వ్యాధులు పట్ల ప్రత్యేక చర్యలు**
- **గిరిజన సంక్షేమశాఖ ఉన్నతాధికారులతో సత్యవతి రాథోడ్ సమీక్ష**

**హైదరాబాద్,విశాలభారతి:** ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆశ్రమ స్కూళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో గురుకుల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యమైన ఆహారం,నీరు అందజేయాలన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్ లో గిరిజన సంక్షేమ శాఖ కార్యకలాపాలపై గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు, ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్, అదనపు కార్యదర్శులు సర్వేశ్వర్ రెడ్డి, గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి నవీన్ నికోలస్ లతో మంత్రి సత్యవతి రాథోడ్ సమీక్షించారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన గిరిజన ప్రజలకు మేలు చేసేలా అధికారులు ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు ఆర్థికంగా సామాజికంగా ఎదిగేలా కృషి చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న వివిధ విద్యా సంస్థల ద్వారా లక్షల్లో విద్యార్థులు చదువుకుంటున్నారని, వారికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఏడాది భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు బారిన పడకుండా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల విద్యాలయాల్లో ఫీవర్ సర్వేలు నిర్వహించాలని, అవసరమైతే వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. అంతే కాకుండా మరుగుదొడ్లు, భోజనశాలలు, వంట గదుల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరదల కారణంగా గురుకుల విద్యాలయాల్లో ఎక్కడైనా సమస్యలు ఉంటే యుద్ధ ప్రాతిపదికన వాటి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని సూచించారు. సీఎం ఎస్టీ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్ మెంట్ ద్వారా గిరిజనుల లో ఉన్న స్కిల్స్ ను ఐడెంటిఫై చేసి వారిలో ఉన్న ప్రతిభను మెరుగుపరచి, ఆర్థికంగా మరింత మేలు జరిగేలా చూడాలన్నారు. గిరివికాస పథకాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు. అందుకు తక్షణమే కార్యాచరణ రూపొందించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంప్‌లు నిర్వహించాలని తెలిపారు. గిరిపోషణతో పాటు, కేసీఆర్ న్యూట్రిషన్, బాలామృతం ఆదివాసీలకు అందించాలని మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు.



# బ్లాక్ మనీతో పవన్ సినిమాలు

- **బ్రో సినిమా అందుకే ఫ్లాపయ్యింది**
- **మంత్రి అంబటి రాంబాబు**

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:** తన శత్రువులను తిట్టాలని అనుకున్న క్రమంలో పవన్ కల్యాణ్ 'బ్రో' సినిమా తీశాడని, అందుకే అది అట్టర్ ఫ్లాప్ అయ్యిందని ఏపీ నలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అంతేకాదు బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చే కుట్రలో భాగంగానే పవన్ సినిమాలు వస్తున్నాయని, బ్రో సినిమాలో చంద్రబాబు హస్తం కూడా ఉందని సంచలన ఆరోపణలు చేశారాయన. మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బ్రో సినిమాతో తన శత్రువులను తిట్టాలని పవన్ అనుకున్నాడు. అందుకే ఫ్లాప్ అయ్యింది. కలెక్షన్లు రోజురోజుకి దారుణంగా పడిపోతున్నాయి. కనీసం పవన్‌కు ఇచ్చిన రెమ్యునరేషన్ కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అందుకే కాంట్రవర్సీ చేసి కాసులు రాల్చుకునేందుకు కక్కుర్తి పడుతున్నారు. కలెక్షన్లు పెంచుకునే క్రమంలో సినిమా అద్భుతమంటూ చెబుతున్నారు అంటూ అంబటి సెటైర్లు వేశారు.బ్లాక్ మనీతో పవన్ సినిమాలు : ఈ సినిమా వెనుక ఉంది బ్లాక్ మనీని వైట్‌గా మార్చే కుట్ర జరుగుతుంది. పవన్ కొత్త సినిమా నిర్మాత టీడీపీకి చెందిన విశ్వప్రసాద్. ఆయనొక ఎన్నారై. అమెరికా నుంచి పవన్‌కు వస్తున్న డబ్బు పెద్ద స్కాం. పవన్‌కు ఇవ్వాల్సిన ప్యాకేజీని చంద్రబాబు ముఠా ఇలా తన మనిషి విశ్వప్రసాద్ ద్వారా అందిస్తున్నాడు. తన సినిమాలకు బ్లాక్ మనీ వాడుతున్నారా? అంటూ పవన్‌ను నిలదీసిన అంబటి.. ఇప్పటివరకు ఎంత డబ్బు తీసుకున్నారు?.. బ్రో సినిమాకు ఎంత రెమ్యునరేషన్ తీసుకున్నారు? అని నిలదీశారు.

# రాయలసీమకు నీరు ఇచ్చిన ఘనత తమదే

- **రివర్స్ టెండర్ల పేరుతో ప్రాజెక్టులు నాశనం**
- **టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**



**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వం వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. పట్టిసీమ నుంచి రాయలసీమకు నీరు ఇచ్చిన ఘనత తమదేనన్నారు. ప్రజల భవిష్యత్తును నాశనం చేసిన వైసీపీని భూస్థాపితం చేస్తేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని తెలుగుదేశం అధినేత చంద్రబాబు తేల్చి చెప్పారు. భవిష్యత్తులో కీలక పాత్ర నీటి నిర్వహణదేనని స్పష్టం చేశారు. సమగ్ర నీటి నిర్వహణ ద్వారా విద్యుత్ ఉత్పత్తి పెంచి, విద్యుత్ ధరలు తగ్గించవచ్చని పేర్కొన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పేరుతో జగన్‌రెడ్డి ఆడేవి అన్నీ డ్రామాలేనని మండిపడ్డారు. ఉన్న ప్రాజెక్టులకు నిధులు ఖర్చు చేయకుండా మూతపడేలా చేసి.. రాయలసీమ ఎత్తిపోతల ద్వారా ఏం సాదిస్తారని నిలదీశారు. జీవో నెంబర్ 365 ద్వారా 198 సాగునీటి ప్రాజెక్టులను జగన్ ప్రీక్లోజర్ చేశారని మండిపడ్డారు. అందులో 102 ప్రాజెక్టులు రాయలసీమ లోనే ఉన్నాయన్నారు. ప్రీక్లోజర్ ప్రాజెక్టులకు ఐదేళ్ల పాటు టెండర్లు కూడా పిలవొద్దని జీవో ఇచ్చిన దుర్మార్గుడు జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేసారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పట్టిసీమ నుంచి రాయలసీమకు నీరు ఇచ్చిన ఘనత తమదేనన్నారు. కర్నూలు జిల్లాలోని బనకచర్ల ప్రాజెక్టును సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీకి పేరు వస్తుందని గురురాఘవేంద్ర ప్రాజెక్టును పక్కన పెట్టారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆర్డీఎస్ కుడికాలువ పనులను ఆపేశారు. గోదావరి నుంచి నీరు తెచ్చి వైకుంఠపురంలో నిల్వ చేద్దామనుకున్నాం. నల్లమల అడవిలో 32 కి.మీ టన్నెల్‌తో బనకచర్లకు నీళ్లు వస్తాయి. మేం అనుకున్నట్టు జరిగితే రాయలసీమకు 280 టీఎంసీల నీరు వచ్చే అవకాశముందన్నారు.

# కస్టడీ మరణాల్లో గుజరాత్ ఫస్ట్

- **ఐదేళ్లలో 687 మంది మృతి**
- **కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ వెల్లడి**

**విశాలభారతి స్టేట్ బ్యూరో:** పోలీసు కస్టడీ మరణాల్లో గుజరాత్ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ మంగళవారం లోక్‌సభలో ఈ వివరాలు వెల్లడించారు. 2018 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు సంబంధించిన గణాంకాలివి. జాతీయ మానవ హక్కుల కమిషన్ అందించిన వివరాలను ఉటంకిస్తూ.. ఈ ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా 687 మంది పోలీసు కస్టడీలో మృతి చెందినట్లు మంత్రి తెలిపారు. ఒక్క గుజరాత్‌లోనే 81 మరణాలు నమోదయ్యాయని చెప్పారు. మహారాష్ట్రలో 80 ఘటనలు చోటుచేసుకున్నాయి. మధ్యప్రదేశ్ (50), బిహార్ (47), ఉత్తర్‌ప్రదేశ్



(41), తమిళనాడు (36)లు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఏడాదిపరంగా చూసుకుంటే.. 2022 23లో 164, 2122లో 175, 2021లో 100, 1920లో 112, 1819లో 136 మరణాలు నమోదయ్యాయి. విచారణ ఖైదీల సంఖ్య 4.27 లక్షలు..: దేశంలోని జైళ్లలో మగ్గుతోన్న విచారణ ఖైదీల సంఖ్య 2021 డిసెంబరు నాటికి 4.27 లక్షలకు చేరింది. జాతీయ నేర గణాంకాల సంస్థ (NCRB) రికార్డుల ఆధారంగా.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్ర లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. '2021 డిసెంబర్ 31 నాటికి దేశంలోని జైళ్లలో మొత్తం 4,27,165 మంది విచారణ ఖైదీలు ఉన్నారు. నేర న్యాయ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కృషి చేస్తోందని మంత్రి అజయ్ కుమార్.. సభ దృష్టికి తీసుకొచ్చారు. నేర చట్టాలు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ పీనల్ కోడ్ మొదలైన వాటిపై సమగ్ర సమీక్ష ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు.

# వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ మేనిఫెస్టోపై చర్చించాలి

- **కేసీఆర్ ఎన్నికల కుంభకర్ణుడు**
- **ఆర్టీసీ విలీనం కార్మికుల విజయం**
- **కేటీఆర్ ఐటీ మంత్రి కాదు రియల్ ఎస్టేట్ బ్రోకర్**
- **వైఎస్ షర్మిల**

**హైదరాబాద్,విశాలభారతి:** ఎన్నికల ముందైనా ఆర్టీసీ కార్మికుల కోరిక నెరవేరడం శుభపరిణామని, ఆర్టీసీ కార్మికులు సాధించిన ఘనత అమరవీరుల త్యాగఫలితమని వైఎస్ ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి, ఆకాశం ఉన్నంత వరకు ఆర్టీసీ విలీనం సాధ్యపడదని చెప్పిన కేసీఆర్ నోటి నుంచే ఆర్టీసీని విలీనం చేస్తామనే మాట చెప్పించిన కార్మికుల పోరాటానికి సలామ్ అన్నారు. సకల జనుల సమ్మెకు మించి, 52 రోజుల పాటు సాగిన ఆర్టీసీ సమ్మె ఇతర పోరాటాలకు స్ఫూర్తిదాయకమని షర్మిల వెల్లడించారు. ఆర్టీసీ కార్మికులకు కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఆర్టీసీ సమ్మెపై ఎస్మా ప్రయోగించి, 29 మంది కార్మికులను పొట్టనపెట్టుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందులో నలుగురు ఆత్మహత్య చేసుకున్నారని, ఖమ్మంలో శ్రీనివాసరెడ్డి డ్రైవర్, హైదరాబాద్‌లో సురేందర్ గౌడ్ కండక్టర్ ఆత్మహత్యలకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్ నియంత తీరు వల్ల 48 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని జీతాలు లేక అప్పులపాలయ్యారన్నారు. పోలీసుల లాఠీ దెబ్బలకు వేలాది మంది గాయాలపాలయ్యారని,ఆర్టీసీ సంఘాలే లేకుండా చేశారని, సంఘాల పేరు ఎత్తితోనే ఉద్యోగాలు పీకేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని షర్మిల గుర్తు చేశారు.ఆర్టీసీ కార్మికులను 2019 డిసెంబర్ 1న ప్రగతిభవన్‌కు పిలిపించి, భోజనం పెట్టి, సమస్యలను పరిష్కరిస్తామన్న కేసీఆర్ తన మాటను నిలబెట్టుకోలేదని,ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని దొరకి ఆర్టీసీ కార్మికులు గుర్తుకొచ్చారన్నారు. ఎన్నికల కుంభకర్ణుడు నిద్ర లేచాడని షెట్టర్ వేశారు.

ఆర్టీసీని విలీనం చేయడంతో పాటు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని YSR తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన 2017, 2021 వేతన సవరణ వెంటనే అమలు చేసి రూ.3500కోట్లు బకాయిలు వెంటనే చెల్లించాలి.2013 నుంచి ఇవ్వాల్సిన రూ.500కోట్ల అరియర్స్ తక్షణం విడుదల చేయాలి . 48వేల మంది కార్మికుల పీఎఫ్ బకాయిలు రూ.1200కోట్లు వెంటనే కట్టాలి .క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటి నుంచి మీరు వాడుకున్న రూ.1000కోట్ల కార్మికుల సొమ్ము సొసైటీకి తిరిగి చెల్లించాలి. ఎస్ఆర్ బీఎస్ కింద బాకీపడ్డ రూ.370కోట్లను కార్మికుల అకౌంట్లలో జమ చేయాలి. మొత్తంగా పెండింగ్ లో ఉన్న 8వేల కోట్లు వెంటనే చెల్లించి కార్మికులను న్యాయం చేయాలని కోరారు.కేటీఆర్ మెట్రో ప్రకటన వెనుక రియల్ ఎస్టేట్ స్కాం దాగి ఉందని,కేటీఆర్ ను ఐటీ మంత్రి అని పిలిచే కంటే రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని పిలవాలి.సామాన్యులకు అందనంత దూరంలో భూముల రేట్లను పెంచి, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి రూ.వేల కోట్లు కేటీఆర్ కొల్లగొట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైన ప్రతిపాదనలు పక్కన పెట్టని, ప్రజలు అడగని ప్రతిపాదనలను ముంగటేసుకున్నారు. ఎన్నికల ముందు రియల్ ఎస్టేట్ తగ్గిపోవడంతో మళ్లీ రియల్ భూమ్ ను సృష్టించాలనేది కేటీఆర్ ప్లాన్ అన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల బీఆర్ఎస్ నాయకుల వెంచర్లకు గిరాకీ తెప్పించి, తద్వారా వచ్చే ఎన్నికల్లో నిధులు



సమకూర్చుకోవడానికి కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని శంషాబాద్ ,కందుకూరు, శంషాబాద్ , షాద్ నగర్, ఉప్పల్, బీబీ నగర్ రూట్లలో బీఆర్ఎస్ లీడర్లు, కేటీఆర్, కేసీఆర్ బినామీల వెంచర్లే ఉన్నాయన్నారు.వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ మేనిఫెస్టో పై చర్చించే దమ్ముందా? ఇచ్చిన హామీలను నెరవేర్చామని ఓటర్లకు చెప్పి, ఓట్లు అడిగే దమ్ముందా? రుణమాఫీ నుంచి దళితబంధు వరకు కేసీఆర్ చేసినవన్నీ మోసాలే అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు సమాధి కట్టాలి. మన హక్కులు, ఉద్యమ నినాదాలను సాధించుకోవాలి.



# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ బీజేపీ నాయకులు


**నారాయణఖేడ్,విశాలభారతి:**నాగలిగిద్ద మండలంలోని లక్ష్యనాయక్ తండకు చెందిన లక్ష్యనాయక్ తండాకు చెందిన 20 కుటుంబాలకు చెందిన కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో మంగళవారం చేశారు.తమ తండాల్లో జరుగుతున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరినట్టు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యేను సన్మానించినారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు




# గొర్రెల పెంపకందారుల సహకార సంఘం పాలకమండలి ఎన్నిక

- **అధ్యక్షులుగా కుర్ర లింగయ్య**
- **ఉపాధ్యక్షులుగా రావుల శ్రీను**
- **కార్యదర్శిగా బొడ్డు సోమలింగయ్య**

**శాలిగౌరారం, విశాల భారతి :** ఊట్కూరు గ్రామంలో శివ గంగా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం నూతన పాలకమండలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం గ్రామ అధ్యక్షులుగా కుర్ర లింగయ్య, ఉపాధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమకారుడు రావుల శ్రీను, కార్యదర్శిగా బొడ్డు సోమలింగయ్య ,డైరెక్టర్లుగా కొనపాక ఎల్లమ్మ,బుర్రె రాములమ్మ, విద్యావేత్త రావుల వీరయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మోదల రమేష్‌తో పాటు నూతన పాలకమండలి కమిటీని ఎన్నికల అధికారి సురేష్ సమక్షంలో ఎన్నుకున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన తెలంగాణ ఉద్యమకారుడు రావుల శ్రీను పాలకమండలి ఉపాధ్యక్షులుగా, డైరెక్టర్లు విద్యావేత్త రావుల వీరయ్య,మాజీ గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు మోదల రమేష్ ఎన్నిక కావడం పట్ల గ్రామంలోని తెలంగాణ ఉద్యమకారులు ఆయన సన్నిహితులు ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన పాలక మండలి సభ్యులను మండల పార్టీ అధ్యక్షులు అన్నెబొయిన సుధాకర్ , యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు పాకాల సతీష్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# మాణిపూర్ ఘటనపై మోడీ, అమిత్ షా ,కేంద్ర మంత్రులు స్పందించాలి

టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లింగం యాదవ్



**నాంపల్లి ,విశాల భారతి:** మాణిపూర్ రాష్ట్రంలో కుకి,మెతి ల మధ్య పంచాయతీ రావడానికి ప్రధాన కారణం ఆర్ఎస్ఎస్ అక్కడున్న పెట్టుబడిదారులు అక్కడున్న ఖనిజ సంపదను దూసుకు వెళ్లేందుకు పనిగట్టుకుని కుకీ మేతిల మధ్య పంచాయతీ పెట్టే ప్రయత్నం చేస్తున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లింగం యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగం యాదవ్ గాంధీ భవన్ లో మాట్లాడుతూ గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రం మంటల్లో మండుతున్న, మహిళలపై దాడులు అత్యాచారాలు,హత్యలు జరుగుతున్న ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచం మొత్తం తిరిగి మాట్లాడుతున్నాడని బిజెపి నాయకులు విస్తృతంగా ప్రచారం చేసుకుంటారని కానీ సొంత దేశంలో జరుగుతున్న సంఘటనపై ఎందుకు నరేంద్ర మోడీ మౌనంగా ఉన్నాడో బిజెపి నాయకులు స్పందించాలన్నారు. ఈ దేశ ఆత్మగౌరవం నడిబజార్లో నగ్నంగా చేస్తుంటే నరేంద్ర మోడీ ఎందుకు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాణిపూర్ లో జరుగుతున్న సమస్యలను అర్థం చేసుకుని మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలనను అమలు చేయాలన్నారు. మణిపూర్ ఘటనపై మోడీ,అమిత్ షా, కేంద్ర మంత్రులు మౌనం వీడి స్పందించాలన్నారు. మణిపూర్ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.




# బాధిత కుటుంబానికి మంత్రి జగదీశ్వర్ రెడ్డి పరామర్శ

**శాలిగౌరారం, విశాల భారతి:**

శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో హెడ్ కానిస్టేబుల్ సట్టు సైదులు కుమారుడు సట్టు మహేష్ ఇటీవల అకాల మరణం చెందారు.ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మంగళవారం వల్లాల గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. సట్టు మహేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అయితగోని వెంకన్న, స్థానిక సర్పంచ్ ఇంతియాజ్, చామల మహేందర్ రెడ్డి, కట్టా వెంకట్ రెడ్డి, తాళ్లూరి మురళి ,మామిడి సర్వయ్య,బట్ట వీరబాబు తీగల వెంకన్న,రమేష్,తదితరులుపాల్గొన్నారు







# 80 వేల ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యే గాదరి కిషోర్ ను ప్రజలు ఓడిస్తారు

- **ఇటుకులపాడు రోడ్డు చూస్తే ఇజ్జత్ పోతుంది**
- **అభివృద్ధి అంటే రోడ్లన్నీ అధ్వానంగా ఉండడమేనా??**
- **గుంతల రోడ్డులో వరి నాటు వేసిన మందుల సామేలు**

**శాలిగౌరారం ,విశాల భారతి:**
శాలిగౌరారం మండలం పరిధిలోని మాదారం నుంచి ఇటుకులపాడు వెళ్లే ప్రధాన రహదారి సుమారు 9 సంవత్సరాలుగా అధ్వానంగా ఉందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు అన్నారు.
ఈ సందర్భంగా మందుల సామేలు మంగళవారం మండల పరిధిలోని ఇటుకులపాడుకు వెళ్లే గుంతల రోడ్డులో నాటు వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మందుల సామెల్ మాట్లాడుతూ ఇటుకులపాడు రోడ్డు చూస్తే ఇజ్జత్ పోతుందని ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఉన్నాడా?? లేడా?? అనే చర్చ విస్తృతంగా కొనసాగుతుందని ,ఇంటికి కైనా మంటికి అయిన ఇంటోడు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో ఇసుక దందా తప్ప అభివృద్ధి చేయలేదని,ఎమ్మెల్యే కండ్లు తెరవాలని గుంతల్లో నాట్లు వేశామన్నారు.
ప్రజల క్షేమాన్ని కోరని ఎమ్మెల్యే కు ఓటు అడిగే హక్కు లేదని,ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ను మూడవ సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా కేటీఆర్ ప్రకటించి పోయారని, 40 వేల మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరగా తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు 40 వేల మెజార్టీ కాదు కదా 80 వేల ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.
మాదారం నుంచి నాలుగు కిలోమీటర్లు ఇటుకులపాడు వెళ్లాలంటే రోడ్డు అధ్వానంగా ఉండడంతో వాహనాదారులు ప్రజలు రోడ్డు ప్రమాదంలో అనేక మంది గాయాల పాలయ్యారని అయిన ఎమ్మెల్యేకు సోయ లేకుండా పోయిందని మందుల సామేలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని నిధులు మంజూరైతే టెండర్లు పిలవాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.
నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలకు వెళ్లాలంటే రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని సిగ్గుపోతుందని ఎమ్మెల్యే కండ్లు తెరవాలని ప్రజలు కోరుతున్నారని,ప్రభుత్వ అధికారులు రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటుకులపాడు గ్రామం నుంచి వేలాది లారీలలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు తప్ప రోడ్డు నిర్మాణ పనులను మాత్రం చేయడం లేదన్నారు.
పంచాయతీరాజ్ శాఖలో రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీ నిధుల నుంచి రోడ్డు నిర్మాణం చేస్తానని గతంలో ఎంపీ గ్రామస్తులకు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణం చేయకుండా అడ్డుపడుతున్నట్లు మంగళవారం గ్రామస్తులు వెల్లడించారు.ప్రభుత్వం వెంటనే మాదారం నుంచి ఇటుకులపాడు వెళ్లే రోడ్డును మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని మందుల సామేలు కోరారు.



# నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**జే.ఎఫ్.ఎం.ఇ సభ్యులు ఎం.వి.గోనారెడ్డి**

**నల్గొండ,విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2020 నూతన విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని జాయింట్ ఫోరం ఫర్ మూమెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్(జే.ఎఫ్.ఎం.ఇ) సభ్యులు ఎం.వి గోనారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా విశ్వవిద్యాలయాల కళాశాలల అధ్యాపక సంఘం సమాఖ్య, విశ్రాంత కళాశాలల అధ్యాపక సంఘం సమాఖ్య పిలుపు మేరకు మంగళవారం నల్లగొండ పట్టణంలోని స్థానిక ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రంలో నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఎం.వి గోనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిపుణుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా అశాస్త్రీయమైన విద్యా విధానాన్ని ముందుకు తీసుకొస్తుందని ఇది భారతదేశ పరిస్థితులకు ఏమాత్రం అనువైనది కాదని వారన్నారు. చరిత్రను వక్రీకరిస్తూ విద్యావిధానాన్ని మార్చివేస్తూ కేంద్రం ఊహజనితమైన అంశాలను విద్యార్థులలో చొప్పించడానికి,మూఢనమ్మకాలతో కూడిన విద్యా విధానం కేంద్రం తీసుకొస్తుందని దీనిని వ్యతిరేకించాల్సిన బాధ్యత దేశంలోని సకల జనులపై ఉందన్నారు.విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,మేధావులు,ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, విద్యారంగా నిపుణులైన అన్ని భాగస్వామ్య పక్షాలతో చర్చించి ప్రజలకు అనుకూలమైన శాస్త్రీయమైన విద్యా విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని జిల్లా కేంద్రాలలో ప్రముఖ పట్టణ కేంద్రాలలో దేశవ్యాప్తంగా చర్చావేదికలను ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు మందడి నర్సిరెడ్డి,ఆర్ విజయ్ కుమార్,బండి రాఘవరెడ్డి,అక్కెనపల్లి మీనయ్య,దండా వెంకట్రామ్ రెడ్డి,తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం బాధ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, విద్యావంతులు నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

- **తల్లి పాలు బిడ్డకి మేలు**
- **సిడిపివో శైలజ**

**రామన్నపేట,విశాల భారతి:** తల్లిపాలు బిడ్డకు మేలు అని సిడిపివో శైలజ అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ తల్లి పాలవారోత్సవా లలో భాగంగా మండల కేంద్రములో సైకిల్ ,బైక్ ర్యాలీ నిర్వహిస్తూ తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడీ టీచర్స్ ఆశా కార్యకర్తలు ర్యాలీ తీశారు. అనంతరం సిడిపివో శైలజ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతని వివరిస్తూ ఉద్యోగస్తులు అయిన తల్లి తండ్రులు తమ పిల్లలకు తల్లి పాలు కొనసాగించేందుకు సహకరిద్దామన్నారు.ఆగస్ట్ మొదటి వారం పూర్తిగా తల్లి పాల ప్రాముఖ్యతని ప్రతి గర్భిణికి ,బాలింతలకు ప్రజలకు తెలియ చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైసార్ హేమలత , ఏపీఎం రాం ప్రసాద్ పోషణ అభియాన్ బీసీ అశోక్,అంగన్వాడీ టీచర్లు ఆశలు స్కూల్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ నిర్ణయంతో కార్మిక వర్గాల్లో హర్షం

**కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బస్సు డిపోలో టిఎస్ ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం ప్రకటించిన సందర్భంగా మంగళవారం ఆర్టీసీ కార్మికుల సంబరాలలో భాగంగా ఉప్పల్ డిపో వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిఎం శ్రీనివాస్, ఆర్టీసీ కార్మికులు, కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో పేదల బతుకులు మారలే

- **టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్.**

**షాద్ నగర్,విశాలభారతి:**తెలంగాణలో పదేండ్లయిన పేదల బతుకులు మారలేదని,కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇతర పార్టీల వారిని స్వేచ్ఛగా బతుకనిస్తలేరు, స్వతంత్రంగా తిరుగనిస్తలేరని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. మంగళవారం షాద్ నగర్ నియోజక వర్గంలోని కేశంపేట మండలం తొమ్మిది రేకుల, లింగంధన గ్రామాల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడెం వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కల, విద్యార్థుల బలిదానాలను చూసి చెలించిన సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్నిస్తే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కాస్త తాగుబోతు, దుర్మార్గుల చేతిలో అల్లాడుతుందని ఆయన ధ్వజమెత్తారు. అధికార పార్టీ నాయకులు ప్రలోభ పెట్టిన, బెదిరింపులకు గురిచేసినా అదరకుండా, బెదరకుండా ముందుకు సాగాలని కార్యకర్తల వెన్నంటే కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అభయం ఇచ్చారు. పాలకులు భూదందాలు చేస్తూ ప్రజలను కాల్చుకుతింటున్నారని, ఇదేమని ప్రశ్నించిన వారిని పోలీసులను అడ్డుబెట్టుకొని ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు.ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని ఆయన అన్నారు. ప్రజలను మోసం చేసి మళ్ళీ అధికారంలోకి రావడానికి బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రయత్నాలు ఇక సాగవని వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. మహిళ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుపాల్గొన్నారు.



# ఎంపీ బాపురావు పై ఫిర్యాదు

**పాలకీడు,విశాలభారతి:** లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని వ్యాఖ్యనిచ్చిన భాజపా ఎంపీ సోయం బాపురావు పై చర్యలు తీసుకోవాలని గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి కెళావత్ మధు నాయక్ పాలక వీడు మండల పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగపరమైన వచ్చినటువంటి ఎంపీ హోదాలో ఉండి రాజ్యాంగాన్ని అగౌరపరిచి అవమానం చేస్తున్నారని అన్నదమ్ముల్లాగా కలిసి ఉండే గిరిజనులను తన రాజకీయ స్వలాభం కోసం కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని పేర్కొన్నారు.తెలంగాణను మరో మణిపూర్ గా మార్చే ప్రయత్నం చేస్తున్నా ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ నాయక్ ఆర్ పి నాయక్ శివా నాయక్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# పాలకుల అలసత్వం విద్యార్థులకు శాపం

- **ఏబీవీపీ రాష్ట్రనాయకుడు పుట్నాల సాయికుమార్**
- **విద్యార్థి కదనభేరికి తరలిన విద్యార్థి నాయకులు**

**షాద్ నగర్,విశాలభారతి:**విద్యారంగంపై పాలకుల అలసత్వం విద్యార్థులకు శాపంగా మారిందని,ఉద్యోగాలు లేక ఎంతోమంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని ఏబీవీపీ రాష్ట్రనాయకుడు పుట్నాల సాయికుమార్ అన్నారు.మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో లక్ష మందితో నిర్వహింస్తున్న తెలంగాణ విద్యార్థి కధనభేరికి షాద్ నగర్ నుంచి విద్యార్థి నాయకులు, యువత భారీ సంఖ్యలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా పుట్నాల సాయికుమార్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సంక్షేమ వసతి గృహాలకు పక్కాభవనాలు కట్టించి మెరుగైన వసతులు కల్పించాలన్నారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.కార్పొరేట్ కళాశాలల వేధింపులు తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి రాష్ట్రంలో దాపురించిందని ఆయన అన్నారు. గురుకులాలలో, ప్రభుత్వాల పాఠశాలలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా పోరాటం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ మహేష్, షాద్ నగర్ వ్యవస్థ ఇంచార్జ్ ప్యాట అశోక్, భాను ప్రసాద్, సందీప్, నవీన్, మహేష్, మల్లేష్, సురేష్, శ్రీకాంత్, సాయిరాం, రాజేష్, వంశీ, హరిప్రసాద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సై రాజ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన దిశా ఫౌండేషన్ సభ్యులు

**భద్రాచలం,విశాలభారతి:** దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ పివి రాజు డిస్టిక్ ప్రెసిడెంట్ మద్దెల అన్నపూర్ణ ఆదేశాల మేరకు బూర్గంపాడు ఎస్ ఐ రాజ్ కుమార్ ని మరియు ఏఎస్ఐ నాగబిక్షం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్ప గుచ్చాలు అందించారు. బుర్గంపాడు ప్రజలకు మరింత సేవలను అందించాలని. మహిళలకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని మీలాంటి మంచి ఆఫీసర్ రావడం బూర్గంపాడు ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని వారు కొనియాడారు. మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ కందుల సుజాత పినపాక నియోజకవర్గం జాయింట్ సెక్రటరీ ముదిగొండ వరలక్ష్మి.అధికార ప్రతినిధి హాలవత్ శారద బూర్గంపాడు మండల సెక్రెటరీ దార్ల బేబీ రాణి. మంగ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**నారాయణఖేడ్ ,విశాల భారతి:**నారాయణఖేడ్ బస్సు డిపోలో తెలంగాణ ప్రభుత్వం టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని ఉద్యోగులకు శుభవార్త ప్రకటించారు.ఈ సందర్భంగా మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని ఆర్టీసి డిపో వద్ద ఆర్టీసి ఉద్యోగులు సిబ్బందితో కలిసి ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాలాభిషేకం చేశారు..



# నూతన డిఎస్పి ని కలిసిన శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు

**కోదాడ,విశాలభారతి:**కోదాడకు నూతనంగా వచ్చిన డిఎస్పి ప్రకాష్ యాదవ్ ను స్థానిక శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శనగల జగన్మోహన్ వారి సిబ్బందితో కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గత 15 సంవత్సరాలుగా నిర్విరామంగా తల్లిదండ్రులు కోల్పోయిన అనాధలను, మానసిక వికలాంగులను చేరదీసి చేస్తున్న సేవలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. వీలు చూసుకొని తమ సంస్థకు రావాల్సిందిగా డీఎస్పీ ప్రకాష్ ను కోరారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రకాష్ మాట్లాడుతూ అనాధలకు, మానసిక వికలాంగులకు అండగా నిలవడం అభినందనీయమని అన్నారు.

# అరెస్టు- హక్కులు చట్టం ఏం చెబుతుంది..?

లీగల్ సందేహాలు

సాధారణంగా క్రిమినల్ లా మూడు ముఖ్యమైన చట్టాలతో వ్యవహరిస్తుంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973(Cr.P.C.), ఇండియన్ పీనల్ కోడ్, 1860(I.P.C.) మరియు ఎవిడెన్స్ యాక్ట్, 1872(I.E.A). ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత పోలీసు ఏజెన్సీ తమ విచారణ సమయంలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో పేర్కొన్న విధానాన్ని అనుసరించాలి. సెక్షన్ 154 కింద కేసును నమోదు చేసి సెక్షన్ 157 కింద కేసును దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. సెక్షన్ 57 ప్రకారం 24 గంటలలోపు పోలీసులు దర్యాప్తు పూర్తికానప్పుడు నిందితుడిని సంబంధిత మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చాలి. నిందితులను జైలుకు రిమాండ్ చేసేటప్పుడు మేజిస్ట్రేట్ కేసును పరిశీలించాలి. రిమాండ్ రిపోర్టుకు సంబంధించి మేజిస్ట్రేట్ సంతృప్తి చెందిన తర్వాత నిందితుడిని Cr.P.C సెక్షన్ 167 ప్రకారం 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి పంపుతారు. రిమాండ్ రిపోర్టులో నేరారోపనకు సంబంధించి ప్రాథమిక నేరం నిరూపణ కాకపోతే సంబంధిత మేజిస్ట్రేట్ రిమాండ్ రిపోర్టును తిరస్కరించవచ్చు.

**నిందితుల హక్కులు.....?**

భారత రాజ్యాంగం మూడవ భాగంలో ప్రాథమిక హక్కులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు హక్కుల ప్రాముఖ్యత, వాటి పరిధి గురించి స్పష్టంగా వివరించడం జరిగింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం "చట్టం ద్వారా ఏర్పరచబడిన ప్రక్రియ మినహా ఏ వ్యక్తి తన జీవితాన్ని లేదా స్వేచ్ఛను కోల్పోకూడదు" అని చెబుతుంది.ఆర్టికల్ 14 ప్రకారం "చట్టం ముందు సమానులని చెబుతుంది". ఆర్టికల్ 20 ప్రకారం "నేరారోపణకు సంబంధించి నిందితుడి రక్షణ'' గురించి చెబుతుంది. Cr. P. C. సెక్షన్ 41బి ప్రకారం నిందితుడి అరెస్టు గురించి పోలీసులు వారి కుటుంబానికి లేదా అతడు చెప్పిన స్నేహితుడికి సమాచారం ఇవ్వాలి. సెక్షన్ 41D ప్రకారం అరెస్టయిన వ్యక్తి, విచారణ సమయంలో తను నియమించుకున్న న్యాయవాది ద్వారా రక్షణ పొందవచ్చు. సెక్షన్ 46 ప్రకారం నిందితుడిని అరెస్ట్ చేస్తున్నామని చెప్పి తనని పోలీసు వారి ఆధీనంలోకి తీసుకోవచ్చునీ, సూర్యాస్తమయం తర్వాత, సూర్యోదయానికి ముందు ఏ స్త్రీని అరెస్టు చేయకూడదని చెబుతుంది (కొన్ని అనివార్య పరిస్థితుల్లో తప్పా). సెక్షన్ 49 ప్రకారం నిందితుడు తప్పించుకోవడానికి ప్రతినిస్తే తప్ప అతడిపై అవసరం కంటే ఎక్కువ బలం ఉపయోగించకుడదు. సెక్షన్ 50 ప్రకారం పోలీసులు నిందితులను అరెస్టు చేయడానికి గల కారణాలతో పాటు బెయిల్ పొందే హక్కు గురించి సమాచారం ఇవ్వాలి. సెక్షన్ 54 ప్రకారం ఎవరినైన అరెస్టు చేసినప్పుడు వైద్యాధికారి చేత అతడికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. సెక్షన్ 55A ప్రకారం నిందితుడు ఎవరి ఆధీనంలో ఉన్నా అతడి ఆరోగ్యం,భద్రత విషయంలో పూర్తి బాధ్యత వారే వహించాలి.చట్ట ప్రకారం న్యాయ ప్రక్రియ పూర్తయిన తర్వాత నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీ కోసం మేజిస్ట్రేట్ ముందు రిమాండ్ చేయాలి. కేసుకు సంబంధించిన రిమాండ్ రిపోర్టును నిందితుడికి ఇవ్వాలి. తదనంతరం నిందితుడు Cr. P. C. సెక్షన్ 437, 438, 439 ల ద్వారా న్యాయవాది సహాయంతో కోర్టులో బెయిల్ పొందవచ్చు.



రాచకొండ ప్రవీణ్ కుమార్
న్యాయవాది-వరంగల్.
9491369109

# అంతిమయాత్ర సైతం బురదలోనే..





- వైకుంఠధామానికి వెళ్లే దారి చిత్తడి
- ఆ ఊర్లో మనిషి మరణిస్తే అంత్యక్రియలకు వెళ్లే మార్గం బురదమయం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు.

**నిజామాబాద్ బ్యూరో,విశాలభారతి:**

మనిషి తన జీవితకాలం ఎన్నో అష్ట కష్టాలు.. అపసోపాలు పడుతూ.. వ్యయ ప్రయాసలకు లోనై సంసార జీవితాన్ని అతి కష్టం మీద నెట్టుకొస్తున్నారు. ఇది మధ్య తరగతికి కుటుంబాలకు చెందిన ముచ్చట. బతికున్న నాళ్ళు కష్టాలకు ఎదురు ఈదిన.. చివరికి మరణానంతరం అంత్యక్రియలు చేద్దామంటే వైకుంఠధామానికి వెళ్లే రోడ్డు దాదాపు అర కిలోమీటర్ మొత్తం బురదమయం. ఏం చేద్దాం మరి? మన రాజకీయ నాయకులు అధికారులు అలా ఉన్నారు. చినుకు పడితే ఆ రోడ్డు చిత్తడే.. కర్మకాలి ఆ ఊర్లో ఎవరైనా మరణిస్తే.. అంత్యక్రియలు చేద్దామంటే మొత్తం బురదలో నుంచి వైకుంఠధామం వరకు రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన మహిళ వయసు మీద పడి గత వారం రోజుల క్రితం మృతి చెందింది. ఈ నేపథ్యంలో ఆమె శవాన్ని ట్రాక్టర్ పై ఉంచి మిగతా వారందరూ దాదాపు అర కిలోమీటర్ పాటు బురదలో నుండి నడుచుకుంటూ వైకుంఠ ధామానికి చేరుకున్నారు. రోడ్డు మొత్తం బురదమయం కావడంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏం చేస్తున్నారు అనే ప్రశ్న ఉత్పన్నమయింది. రోజు వాహనాలు తిరిగే రోడ్డు బాగుండి, అంత్యక్రియలకు వెళ్లే రోడ్డు మాత్రం మట్టి రోడ్డు గుండా, బురదలో నుంచి వెళ్లి అంతిమ సంస్కారాలు కుటుంబీకులతో పాటు గ్రామస్తులు పూర్తి చేయాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం రోడ్లకు ఎన్నో కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ విషయం అందరికీ తెలిసిందే.. మనిషి బ్రతికున్న రోజులు ఏరోడ్డు అయినా పర్వాలేదు కానీ, మృతి చెందిన తర్వాత అంత్యక్రియ చేద్దామంటే గతవారం కురిసిన వర్షంలో తడుచుకుంటూ, బురదమైన రోడ్డు గుండా అంత్యక్రియలు పూర్తి చేశారు. గ్రామస్తులు ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులకు, ఆర్ అండ్ బి అధికారులకు విన్నవించుకున్న వైకుంఠధామానికి వెళ్లే రోడ్డు మాత్రం పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎంతో విశ్వాసమున్న టిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం సీసీ రోడ్డు గా మార్చి అంతిమ సంస్కారాలు సైతం ఇలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు వేడుకుంటున్నారు. సంక్షేమ పథకాలుతోపాటు ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం ముందుకు రావాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. రోడ్డు గుండా వెళ్లే వారు ఇదేం ఖర్మ రా బాబు.. అని నిరాశకు గురవుతున్నారు.

### అధికారులు ప్రతినిధులు పట్టించుకోవడం లేదు...



టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిదిన్నర సంవత్సరాలు అయింది. మా గ్రామం నుండి వైకుంఠధామానికి వెళ్లే రోడ్డు దాదాపుగా అర కిలోమీటర్ ఉంటుంది. ఆ రోడ్డుని సిసి రోడ్డుగా మార్చాలని ఎన్నోసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నాము. కానీ ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుత వర్షాకాలంలో గ్రామంలో ఎవరైనా మరణిస్తే అంతిమ సంస్కారాలు చేద్దామంటే రోడ్డు మొత్తం చిత్తడిగా మారిపోయింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోని రోడ్లును త్వరగా సిసి రోడ్డుగా పునరుద్ధరించాలని విజ్ఞప్తి.

- కూన సాయిలు ఆరేపల్లి గ్రామం




## మెట్రో విస్తరణతో మారనున్న షాద్ నగర్ ముఖచిత్రం

**మహిళ,శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ తాండ్ర విశాల**

**షాద్ నగర్,విశాలభారతి:** మెట్రో విస్తరణతో షాద్ నగర్ రవాణా ముఖచిత్రం మారనుందని,మెట్రో రాకతో షాద్ నగర్ అభివృద్ధిలో మరింత ముందుకు సాగనుందని మహిళ,శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్,కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుండి శంషాబాద్, కొత్తూర్ మీదుగా షాద్ నగర్ వరకు మెట్రో ను విస్తరించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. మెట్రో ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం పట్ల సీఎం కేసీఆర్ కు,మంత్రి కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. మెట్రో రైళ్లు అందుబాటులోకి వస్తే ప్రజారవాణా వేగవంతమవుతందని, ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని, వాహనాల వినియోగం కూడా చాలావరకు తగ్గడం ద్వారా ట్రాఫిక్ సమస్య నుంచి ప్రజలకు విముక్తి లభిస్తుందన్నారు.



## ఎమ్మెల్యే ధనలక్ష్మి , ఎమ్మెల్సీ అనంత బాబు ను కలిసిన గుండాల ఎంపీటీసీ, కన్నాయి గూడెం ఎంపీటీసీ

**భద్రాచలం,విశాలభారతి:** ఎమ్మెల్సీ అనంత బాబు , ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చింతూరు మండలంలోని గోదావరి వరద ముంపు బాధితుల కుటుంబాలను కలసి, సహాయక చర్యల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం ఎటపాక మండలంలోని గుండాల సచివాలయ పరిధిలో ఉన్న పలు సమస్యలను గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, కన్నాయి గూడెం లో ఉన్న పలు సమస్యలను, వర్షా బాలకృష్ణ, ఇద్దరూ కలిసి సచివాలయ పరిధిలో ఉన్నటువంటి పలు సమస్యలను అనంత బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సమస్యల పట్ల అనంత బాబు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జెడ్పిటిసిలు, సొసైటీ ప్రెసిడెంట్, వివిధ కార్పొరేషన్ల శాఖల చైర్మన్లు డైరెక్టర్లు, కో ఆప్షన్ నెంబర్, మరియు సర్పంచులు వైస్ సర్పంచులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**నడిగూడెం,విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గత 27 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ 27 రోజులకు సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారితో చర్చలు జరపకపోవడం ప్రభుత్వం యొక్క శిత్త శుద్ధిని తెలియజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు దేవరంగుల వీరన్న, తిరుమలి, దేవరంగుల నాగభూషణం,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ సైదా హుస్సేన్, సిపిఎం నాయకులు, విరబోయిన సైదులు, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు చిమట నాగరాజు గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## అంటూ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**

**నడిగూడెం,విశాలభారతి:** మండలంలోని గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలుయాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీపీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వర్షాలు పడినందున అన్ని రకముల ప్లాంటేషన్ పూర్తి చేయాలని తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వాతావరణ పరిస్థితులు దృష్ట్యా వర్షాలు భారీగా వస్తున్నందున ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున పారిశుద్ధ్య పనులు చేయుటకు, పైపులైనులు లీకేజీ లేకుండా చూసుకునేందుకు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఎం ఎర్రయ్య, ఎంపీఓ వై లింగారెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న, ఏపీవో నగేష్, వివిధ అధికారులు పాల్గొన్నారు..



## బిఎస్పి లో చేరిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

**యాదాద్రిభువనగిరి,విశాలభారతి:** వలిగొండ మండలానికి చెందిన బద్దం సత్యనారాయణ బద్దం గంగ సోమవారం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగిందని వలిగొండ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఉపాధ్యక్షులు సుక్క శ్రీకాంత్ గుండు కృష్ణ గౌడ్ లు తెలిపారు.. రానున్నది బహుజనుల రాజ్యమేనని అందుకోసం దళిత బహుజన సోదరులంతా బహుజన సమాజ్ పార్టీలో చేరాలని రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో 85 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఇప్పటివరకు పాలకులు కాలేదని. ఇప్పటికైనా దళిత బహుజన సోదరులంతా ఏకతాటిపైకి వచ్చి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆయన అన్నారు మండల పార్టీ అధ్యక్షులు. సుక్క శ్రీకాంత్ మాట్లాడుతూ.. జిల్లాలో వచ్చే రెండు మూడు రోజుల్లో. భారీగా చేరికలు ఉంటాయని శ్రీకాంత్ అన్నారు గుండు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ వలిగొండ మండలంలో బహుజనుల బిడ్డలంతా బహుజన సమాజ్ పార్టీలో చేరాలని ఆయన అన్నారు



## ప్రభుత్వ పథకాల ప్రచారం

**నడిగూడెం,విశాలభారతి:** మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరిస్తున్నట్లు గ్రామంలోని 12వ వార్డు ఇంచార్జ్ లు జలీల్ అహ్మద్, సుధాకర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం నడిగూడెం గ్రామంలోని 12 వార్డులో ప్రజలకు కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై స్వయంగా ఇంటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలైన రైతుబంధు రైతు బీమా ఆసరా పెన్షన్లు ఉచిత విద్యుత్ కల్యాణ లక్ష్మి లాంటి పథకాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకం అందిందని తెలంగాణలో హనుమంతుని గుడి లేని ఊరు లేదు, కెసిఆర్ పథకం లేని ఇల్లు లేదనన్నారు.తిరిగి రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజల్లో నుంచి మంచి స్పందన ఉందన్నారు.కోదాడ గడ్డపై రెండోసారి బోల్లం మల్లయ్య గెలుపు నల్లేరు మీద నడకని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం బిఆర్ఎస్ పార్టీ దేనిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, జానిమియా తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సంస్థలో పీసు రేట్ విధానాన్ని రద్దు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ డిమాండ్.**

**ముషీరాబాద్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పీసు రేట్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ ఆధ్వర్యంలో కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ మీటర్ రీడర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్ ధర్నాచౌక్లో సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దోమకొండ సునీల్ కుమార్, గుమ్మడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కింద పనిచేస్తున్నామని ఇప్పటివరకు ఎలాంటి ఈపీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో విద్యుత్ మీటర్ రీడర్స్ బ్రతుకులు రోడ్డుపాలైన పట్టించుకోవడం బాధగా ఉందన్నారు. ఎటువంటి ప్రకృతి విపత్తులు ఏర్పడిన పనిచేస్తున్నామని ప్రభుత్వం యాజమాన్యం గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా మీటర్ రీడర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మీటర్ రీడర్స్ కు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వం, యాజమాన్యమే ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు నెలవారి పని దినాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమృతం శ్రీనివాస్, వినోద్ కుమార్ తో పాటు భారీగా విద్యుత్ మీటర్ రీడర్స్ పాల్గొన్నారు.




## నూతన ఎస్సైని కలిసిన పలువురు నాయకులు

**జఫర్ గడ్, విశాలభారతి:** జనగామ జిల్లా జఫర్గడ్ పోలీస్ స్టేషన్ లో ఇటీవల ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎం.మహేందర్ ని మంగళవారం మండలానికి చెందిన పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించి కలుసుకున్నారు. ఎస్సైని కలిసిన వారిలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ గుజ్జరి రాజు,ఎంపీపీ రడపాక సుదర్శన్,జఫర్గడ్ ఎంపీటీసీ జ్యోతి రజిత యాకయ్య, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంతల రాజ్ కుమార్, మండల కోఆప్షన్ మెంబర్ నజీర్,నాయకులు తాటి కాయల బాబు,నల్లబోయిన రాజు, గుడ్డేటి స్వామి,గండు ఎల్లరాజు, గాదె కుమార్ తదితరులు ఉన్నారు.

# బీజేపీ లో 'పదవుల' లొల్లి..

## ఆందోళన వెనక ఉన్న కీలక నేత ఎవరు?



**నిజామాబాద్ బ్యూరో,విశాల భారతి:** జిల్లాలోని కమలం పార్టీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇటీవల ఇందూరు జిల్లా పరిధి నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన పది మంది పాత మండలాధ్యక్షు లను తొలగించి కొత్త వారిని నియమించారు. దీంతో ఏకంగా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పలువురు నేతలు ఆందోళనకు దిగిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో చర్చలు విఫలమైనట్లు సమాచారం. తాజాగా జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయం వద్ద ఎంపీ ధర్మపురి అరవిందను టార్గెట్ చేస్తూ పదవులు తొలగింపునకు గురైన నాయకులు వారి అనుచరులతో నిరసన తెలిపారు. ఏదేమైనా నిరసనలో ఆర్మూర్, బోధన్, బాల్కొండ నాయకులు ఉండడంతో వారిపై బీజేపీ పెద్దలు ఎలాంటి క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటారోననే చర్చ మొదలైంది. భారతీయ జనతా పార్టీలో నివురుగప్పిన నిప్పుల ఉన్న విభేదాలు భగ్గుమన్నాయి. మొన్నటికి మొన్న నిజామాబాద్ జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు సంబంధించిన పది మంది పాత మండలాధ్యక్షులను తొలగించి కొత్త వారిని నియమించ డంతో విభేదాలు బహిర్గతమయ్యాయి. తమను సంప్రదించ కుండానే, పార్టీ నియమ నిబంధన లకు వ్యతిరేకంగా కొత్త వారిని నియమించారని ఆ పార్టీ లీడర్లు భగ్గుమన్నారు. ఏకంగా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆందోళనకు దిగిన విషయం తెల్సిందే.

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌ను టార్గెట్ చేస్తూ పల్లె గంగారెడ్డి, బస్వాలక్ష్మీన ర్సయ్యలపై జిల్లా లీడర్లు మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో చర్చలు జరిపిన అవి ఫలప్రదం కాలేదని తెలిసింది. ఏకంగా పార్టీ జిల్లా కార్యాలయం ఎదుటనే నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన నాయకులు, ప్రధానంగా పదవులు కోల్పోయిన వారు వారి అనుచరులతో నిరసనకు దిగారు. నిరసనలో ఎంపీని, పల్లెను, బస్వాలను టార్గెట్ చేస్తూ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడం కలకలం రేపింది. నిజామాబాద్ జిల్లాలో ఎంపీ అరవింద్ ఒక వర్గం, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ మరో వర్గం అన్న విధంగా గ్రూపు రాజకీయాలు అందరికీ తెలిసిందే. అరవింద్ ఎంపీగా గెలిచిన తర్వాత నుంచి యెండల ప్రభావాన్ని తగ్గించారు. పార్టీ హైకమాండ్ నుంచి మొదలుకుని పార్టీ పదవులు స్థానిక సంస్థల టికెట్లు అన్ని అరవింద్ చెప్పిన వారికే దక్కడంతో రెండు వర్గాల మధ్య పరిస్థితి ఉప్పునిప్పు మాదిరిగానే ఉండేది. ఎంపీ అరవింద్ ద్వారా పార్టీలోకి వచ్చిన బస్వా అరవింద్ ఎంపీగా గెలువగానే పార్టీ అధ్యక్ష పదవిని చేజిక్కించుకున్నారు.

కానీ ఏం జరిగిందో తెలియదు కానీ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. దాంతో అరవింద్‌కు దూరమైన బస్వా, యెండలతో దోస్తీ కట్టారు. ఆ దోస్తీ మూణాళ్ళ ముచ్చటగానే అయింది. మొన్నటికి మొన్న ఎంపీ అరవింద్ ఆదేశాల మేరకు 13 మండలాలకు కొత్త అధ్యక్షులను నియమించడంతో యెండల వర్గం షాక్‌కు గురైంది. ఎందుకంటే వరంగల్‌లో జరిగిన ప్రధాని మోడీ సమావేశంలో అరవింద్, బస్వా లక్ష్మీనర్సయ్య మధ్య సయోధ్య కుదిరిందని అందుకే కొత్త నియామకాలు పార్టీకి సంబంధం లేకుండానే జరిగాయన్న వాదన తెరపైకి వచ్చింది. పార్టీ రాష్ట్ర కార్యాలయంతో పాటు జిల్లా కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు అరవింద్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ఆందోళన పార్టీలోనే కలకలం రేపింది. పార్టీ నుంచి దూరమౌతున్న వినయ్ రెడ్డి వెనుక ఉండి తతంగం నడిపారన్న అనుమానాలను కమలనాథులు చెబుతున్నారు. అయితే బాల్కొండ నియోజకవర్గ నాయకులు గడిచిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన రుయ్యాడి రాజేశ్వర్ ఆందోళనకారులకు మద్దతు పలుకడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. పార్టీలో ఉన్న విభేదాలను పక్కన పెట్టి జిల్లాలో పార్టీ ఎదుగుదలకు పాటు పడుతామని, హైదరాబా ద్‌లో హామీ ఇచ్చిన నేతలు నిజా మాబాద్ జిల్లా కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగడం కమలం పార్టీ నాయకులకు షాక్ ఇచ్చినట్లయింది. ఆర్మూర్ లో వినయ్ రెడ్డికి చెక్ పెడుతూ రాకేష్ రెడ్డిని పార్టీలోకి తెచ్చిన నాటి నుంచి అరవింద్‌తో ఆర్మూర్ నాయకులు అంటిముట్టనట్లుగానే ఉంటున్నారు. అదే సమయంలో వినయ్ రెడ్డి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యత తగ్గడంతో పాటు వచ్చే ఎన్నికల్లో టికెట్ వస్తుందో రాదోనన్న సంశయంతో పాటు కాంగ్రెస్ గాలి వీస్తుండడంతో అటువైపు కర్చీఫ్ వేశారన్న వాదనలు ఉన్నాయి. అదే సమయంలో పార్టీ నుంచి మరో పార్టీకి మారితే జంప్ జిలానీగా పేరు వస్తుందని అదే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడ్డారని సస్పెండ్ అయితే అదే కారణం చూపి పార్టీ మారవచ్చని ఈ తతంగాన్ని నడిపారన్న వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లా కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో ఆర్మూర్, బోధన్, బాల్కొండ నాయకులు ఉండడంతో వారిపై పార్టీ ఎలాంటి క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటుందోనన్న చర్చ మొదలైంది.

# బండి సంజయ్‌కి సముచిత స్థానం

- ఇంకా అనేక పదవులు అలంకరించాలి.
- శుభాకాంక్షలు తెలిపిన లాలాపేట్ మున్నూరు కాపు సంఘం.



**తార్నాక,విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీగా బండి సంజయ్ ని నియమించి సముచిత స్థానం జాతీయ బిజెపి పార్టీ కల్పించిందని లాలాపేట్ మున్నూరు కాపు సంఘం పేర్కొంది. మునుముందు మరిన్ని పదవులను అలంకరించాలని ఆకాంక్షించి బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలిపింది. లాలాపేట మున్నూరు సంఘం అధ్యక్షులు చిలక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మీసాల శ్రీనివాస్, కొండమడుగు నాగరాజు, ఘర్ష మోహన్, మాడ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి అపూర్వ స్పందన తీసుకురావడంలో బండి సంజయ్ కృషి ఎనలేనిదన్నారు. బూతు స్థాయి నుండి మొదలుకొని రాష్ట్రస్థాయిలో బిజెపి కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. అంతేకాకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజాక్షేత్రంలో ప్రభుత్వం పై పోరాటాలు నిరసనలు చేపట్టి ప్రజల పక్షాన బిజెపి ఉందని భరోసా కల్పించారని చెప్పారు. తెలంగాణలో బిజెపిని ఉవ్వెత్తున లేపిన బండి సంజయ్ కి జాతీయ స్థాయిలో జనరల్ సెక్రటరీగా నియమించడం సంతోషంగా ఉందని తెలిపారు. సంఘం ప్రతినిధులు సిహెచ్ కృష్ణమూర్తి, ఆకుల లక్ష్మీనారాయణ, ముత్యాలు, రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.




# పాత ఇనుము షాపులో గురుకుల పాఠశాల కంప్యూటర్ సీపీలు

**నడిగూడెం విశాల భారతి :** రాజుల సొమ్ము రాళ్ల పాలనట్లు గురుకుల పాఠశాల సామాగ్రి ఇనప కొట్టు పాలైందని మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి వంశీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ని కొంత సామాగ్రిని పాత ఇనుము షాపుకు ప్రిన్సిపాల్ విక్రయించినట్లు తెలిపారు. పాత్రికేయులతో మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని లక్ష్యంతో నడిగూడెం గురుకుల పాఠశాలలో కంప్యూటర్ విద్య కొరకు కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. కొన్ని రోజుల కంప్యూటర్ విద్యను అందించిన పాఠశాల యజమాన్యం గత కొంత కాలంగా కంప్యూటర్,లు సీపీ లు పని చేయకపోవడంతో కంప్యూటర్ విద్య ఆటకెక్కింది. మరమ్మత్తులు చేసి విద్యార్థులకు కంప్యూటర్ విద్య ను అందించాల్సిన పాఠశాల యజమాన్యం మరమ్మతులు చేయించకుండా, నిర్లక్ష్యం వహించారు. ఒకవేళ పని చేయని సామాగ్రిని తీసివేయాల్సి వస్తే సొసైటీ ద్వారా అనుమతి పొంది టెండర్ ప్రకటన ద్వారా విక్రయించవలసిన సామాగ్రిని టెండర్ వేయకుండా ప్రిన్సిపల్ కావాలని తన ఇష్టానుసారం కంప్యూటర్ మానిటర్స్, సీపీయు లు, కీబోర్డ్ లు, మౌజులు, పాత ట్రంకు పెట్టెలు, ఇనుప ర్యాకులు, ఇనుప బల్లలు, ఫైర్ సేఫ్టీ సిలిండర్ లను బకెట్లను, పాడైపోయిన కుర్చీలను టీఎస్ 29 TB 5043 ట్రాలీ ఆటో లో తరలించి మండల కేంద్రంలో గల పాత ఇనుము షాపులో మంగళవారం విక్రయించినట్లు తెలిపారు. కొన్ని పనికివచ్చే వస్తువులను కూడా విక్రయించినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరు కంచే చేను మేసిన చందంగా ఉందన్నారు.టెండర్ ప్రకటన లేకుండా విక్రయించడం పట్ల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ కు, సొసైటీ అధికారులకు, ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు...

**ప్రిన్సిపాల్ వివరణ..**

సామాగ్రిని విక్రయించడం పట్ల బాలికల గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ ను చరవాణి ద్వారా సంప్రదించగా ఆర్ సి ఓ సూర్యాపేట వారు జూమ్ మీటింగ్ ద్వారా పనిచేయని వస్తువులను విక్రయించమని చెప్పినందున విక్రయించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు...





# పదవుల కోసం చూసీ.. చూసీ.. విసిగి వేసారిన అమాత్యులు



**కవితపైనే భారం**
**అయినా ప్రయోజనం శూన్యం**

**నిజామాబాద్ బ్యూరో,విశాల భారతి:** ఇవాళ.. రేపు తప్పక ఏదో పదవి వస్తుందిలే నమ్ముకున్న నాయకులు ఏదో ఒకటి చేయకపోతారా..? ఉద్యమం నుంచి ఉన్నాం కదా..? తప్పక పదవులు వస్తాయి.. అని ఓపిగ్గా ఎదురుచూస్తూ వస్తున్న బీఆరెస్ సీనియర్ లీడర్లు ఇప్పుడు నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు. ఎన్నికల సమయం ముంచుకొ స్తున్నది. ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ అనే భావం బలంగా పెరుగుతున్న క్రమంలో ఎన్నికలకు రోజులు దగ్గర పడుతున్నాయే కానీ మాకు పదవుల ఊసే లేదు.. అని తమకు తాము ఓ నిర్ధారణకు వస్తూనే.. మరి పొలిటికల్ భవిష్యత్ ఏంటీ..? అని క్వశ్చన్ మార్క్ ఫేసులతో దీనంగా చూస్తున్నారు. జిల్లాకు పెద్ద దిక్కుగా ఉన్న ఎమ్మెల్సీ కవితను నమ్ముకున్నారు. స్థానిక ఎమ్మెల్యేను అడిగి ఒప్పించు కున్నారు. జిల్లా మంత్రి ప్రశాంత్‌రెడ్డికీ తమ నేపథ్యం.. పదవులు లేక ఆత్మగౌరవం లేదు అనే మనోవేదననూ వెళ్లగక్కుకున్నారు. కానీ ఏవీ ఫలించలేదు. ఎదురు చూపులే మిగిలాయి. నిరాశే ఎదురవుతూ వస్తోంది. నైరాశ్యమే అలుముకుంటున్నది. భవిష్యత్ అగమ్యగోచరంగా తోస్తున్నది. అధికార పార్టీలో ఇప్పుడు సీనియర్ల పరిస్థితి ఇలాగే ఉంది. మార్కెట్ కమిటీ చైర్మన్, గ్రంథాలయ చైర్మన్, నుడా.. ఇలా పదవులు తమకు వస్తాయని భావించారు. కానీ వీటిల్లో దీంట్లోనూ తమకు అవకాశం రాకపోవడంతో.. ఇక ఎన్నికల వరకు రాదు అనే భావనకు వచ్చేశారు. దీంతో మరింత నైరాశ్యంలోకి వెళ్లిపోయారు. సుజిత్ సింగ్ ఠాకూర్ మొన్నటి వరకు గ్రంథాలయ చైర్మన్ కోసం ఎదురుచూస్తూ వచ్చాడు. ఎంఎంబీ రాజేశ్వర్ పదవీకాలం ముగియగానే తనకివ్వాల్సిందిగా కోరుతూ వచ్చాడు. కానీ మళ్లీ ఆయనకే రెన్యూవల్ చేసే సరికి ఇక ఆశలు చాలించుకున్నాడు. మార్కెట్ కమిటీ చైర్మన్ కోసం అందరితో పాటు చింత మహేశ్ అందరి చుట్టూ ప్రదక్షిణలు చేశాడు. కానీ నుడా పదవికి దీనికి ముడి పెట్టడంతో అది ఎటు తెమలక.. చాలా కాలంగా ఏఎంసీ చైర్మన్ పదవీ అలాగే ఉండిపో యింది.ఎవరికీ ఇవ్వక అది అనాథలా ఉండిపోయింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ కోటాలో తప్పనిసరిగా తనకు వస్తుందని డాక్టర్ మధుశేఖర్ గంపెడాశలు పెట్టుకున్నాడు. కవిత హామీ ఇవ్వడం, మంత్రితో సఖ్యతగా ఉండి ఎప్పటికప్పుడు తన అభీష్టాన్ని అధిష్టానానికి చేరవేస్తున్నాననే నమ్మకంతో ఉన్నాడు. అదీ జిల్లాకు కేటాయించలేదు. దీంతో ఆయన కూడా పొలిటికల్‌గా ఏదైనా నిర్ణయం తీసుకునే సమయం ఆసన్నమైందనే భావనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ కవిత ఈ మధ్య యాక్టివ్ అయ్యా రు. జిల్లాలోని ఐదు నియోజకవర్గా లలో మళ్లీ తమ అభ్యర్థులనే గెలిపించుకోవాలనే లక్ష్యంతో పోస్టుమార్టం చేయడం షురూ చేశారు. ఈ క్రమంలో సీనియర్లను, ఉద్యమకారులను ఆమె మళ్లీ చేరదీస్తున్నారు. ఆప్యాయంగా పలకరిస్తున్నారు. కానీ పదవులు లేకపోవడంతో నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో లేనట్టుగా మారిపో యింది పరిస్థితి. ఈ క్లిష్ట సమ యంలో సీనియర్లలో పదవుల అసంతృప్త రాగం పార్టీకి మంచిది కాదనే భావన శ్రేయోభిలాషులు భావిస్తున్నారు. ఆర్మూర్ బీసీ లీడర్ మానస గణేశ్ పదవి కోసం ఆశించి భంగపడ్డాడు. నాయకులపై నమ్మకం లేక రాజకీయంగానే పూర్తిగా తెరమరుగైపోయాడు.



## హోంగార్డులను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఎమ్మెల్యే కు వినతి

**నార్కట్ పల్లి,విశాలభారతి:** పోలీస్ హోంగార్డు ఉద్యోగాలను క్రమబద్ధీకరించేలా చూడాలని కోరుతూ హోంగార్డులు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు హోంగార్డులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం లోని హోంగార్డ్స్ అందరిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేస్తామని శాసనసభ లో హామీ ఇచ్చారు. అయితే కొన్ని అని వార్య కారణాల వల్లన ఈ పైలు పెండింగ్ లో ఉన్నది. కావున క్రమబద్ధీకరించేలా చొరవ చూపాలని కోరారు.

# విశ్వ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి

- క్యాబినెట్ నిర్ణయాలు చారిత్రాత్మకం.
- సామాజిక న్యాయం కేసీఆర్ తోనే సాధ్యం..
- ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ



**ముషీరాబాద్,విశాలభారతి:** ముఖ్యమంత్రి కెసిఆర్ పక్కా ప్రణాళికతో హైదరాబాదు లాంటి చారిత్రక నగరాన్ని విశ్వ నగరంగా మారుస్తూ అభివృద్ధి చేస్తున్నారని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు.69100 కోట్లతో మెట్రో రైల్ భారీ విస్తరణకు సీఎం కేసీఆర్ అధ్యక్షతన క్యాబినెట్ నిర్ణయాలు తీసుకోవడం హర్షదాయకమన్నారు. అంతేకాకుండా అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేస్తూ సామాజిక న్యాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత గత తొమ్మిది సంవత్సరాల కాలంలో విప్లవాత్మ మార్పులతో రహదారులు, ఫ్లైఓవర్లు, అండర్ పాసులు, పార్కులు, బస్తి దావఖానాలు తాగునీరు తదితర అభివృద్ధితో పాటు భావితరాలకు మెరుగైన మాలిక వసతులు కల్పించారని కొనియాడారు.చారిత్రక నగరంగా హైదరాబాద్ భారతదేశానికే తలమానికంగా రూపుదిద్దే విధంగా అభివృద్ధి జరగడం చారిత్రక అవసరమన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత వెనుకబడిన కులాలకు కెసిఆర్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనిలో భాగంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా అవకాశం కల్పించడం సంతోషదాయకమని కోడూరు సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు.

# విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలి

**ఎఐఎఫ్ డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు**
**పల్లె మురళి డిమాండ్**



**శేరిలింగంపల్లివిశాలభారతి:** ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియాను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడదని తీసుకొచ్చిన సర్క్యులర్ను తక్షణమే ఉపసంహరించుకోవాలని అఖిల ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి డిమాండ్ చేశారు. అనేక ఉద్యమాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సంఘాలపై స్కూల్ ఆఫ్ డైరెక్టర్ నిషేధం విధించడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే,విద్యార్థుల హక్కులకోసం పని చేసే సంఘాలను ప్రభుత్వ విద్య సంస్థలకు రాకుండా చేయడం అంటే ప్రభుత్వం డొల్లతనాన్ని అవినీతినీ తమంతట తామే ఒప్పుకున్నట్లు. దేవసేనకి నిజంగా ప్రభుత్వ విద్యాసంస్థలపై ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలుగా అధికారులు వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఇన్ని నెలలు కావస్తున్న మెజార్టీ పాఠశాలల విద్యార్థులకు ఇంకా పాఠ్యపుస్తకాలు,స్కూలు యూనిఫామ్స్,అందలేదని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం విద్యార్థులకు టాయిలెట్లు, బాత్రూంలు కూడా అందుబాటులో లేవని, వీటిపై ఆలోచించాల్సిన దేవసేన విద్యార్థి సంఘాలను, మీడియాను నియంత్రించే అదనపు పని ఎందుకు చేస్తున్నారో సమాజానికి అర్థం కావట్లేదని ఆరోపించారు. తక్షణమే దేవసేన గారు ఇచ్చిన సర్క్యులర్ ని వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఏఐడిఎస్ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.




# కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

**శ్రీనివాస్**

**చిట్యాల,విశాలభారతి:** గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ కార్మికులు బిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం సమ్మె చేస్తున్న కార్మికులను పట్టించుకోకుండా వారిని తొలగించి కొత్తవారిని పోటీ కార్మికులను దించి పనిచేయించాలని జిల్లా కలెక్టర్లకు డిపిఓ లను ఆదేశించి సమ్మె చేసే కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన సమ్మె చేసే కార్మికులు పోటీ కార్మికులను అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. పెండింగ్ జీతాలు రాకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందిగా మారిందని భిక్షాటన ద్వారా తమ కుటుంబాలను పోషించుకోవాలని కార్మికులు బిక్షాటన నిర్వహించడం జరిగింది.డిమాండ్ లు పరిష్కరించిన యెడల సమ్మె మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహంకాళి బాలమ్మ,మహంకాళి మల్లమ్మ,గణేష్ యాదయ్య, జంగమ్మ సులోచన,దుర్గమ్మ, రాములు పాల్గొన్నారు.



# ఘనంగా అమరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గుర్రంపోడు,విశాలభారతి:** గుర్రంపోడు మండల సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి కుమారుడు మండల యువజన నాయకులు మేకల అమరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, గుర్రంపోడు ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, ఎస్.ఐ శివప్రసాధ్ లు కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సామల బోజ్జయ్య,సర్పంచులు ఒడిత్య నాగరాజు నాయక్, చాడ చక్రవర్తి,తదితరులు, పాల్గొన్నారు



## గోదావరి వరద బాధితులకు శాశ్వత పరిష్కారం చేయగలరా

పోలేబోయిన శ్రీవాణి

**బూర్గంపాడు,విశాల భారతి:**గోదావరి వరద బాధితులకు శాశ్వత పరిష్కారం చేయగలరా .? చేసి చూపించండి. అనవసరమైన విమర్శలు చేయొద్దు ఖబర్దార్ అంటూ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పై పోలెబోయిన శ్రీవాణి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.బూర్గంపాడు మండలం సారపాకలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మణుగూరులో ఆదివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రతిపక్షం అడిగిన ప్రశ్నలకు తలదించుకుని సమావేశం మధ్యలోనే వెళ్లిపోవడం ఎంతవరకు సబబుగా ఉందని ప్రశ్నించారు.మీ స్వార్థానికి అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీ ఓటర్ల బిక్షతో గెలిచి,కూటమిగా వేసిన ఓటర్ల ఓట్లను అమ్ముకొని విర్ర వీగుతున్నారన్నారు.
బీఆర్ఎస్ కి అమ్ముడు పోలేదు అని జీవో తీసుకరాగలరా అని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ని కూడా కబ్జా చేశారని,
మణుగూరు నడిబొడ్డున ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేసిన ఘనత మీదే అని ఆరోపించారు.పట్టణంలో ఉన్న పార్టీ కార్యాలయాన్నే ఖబ్జా చేసిన మీరు పల్లె ప్రాంతల్లో ఎన్ని చేసుంటావో ప్రజా అలోచనేకే వదిలేస్తున్నమన్నారు.మీ పతనానికి మీరే తొలి మెట్టు వేసుకున్నారు. అన్ని నాకే తెలుసు, అంతా నీనే చేసిన అని విర్ర వీగడం కాదని ప్రజా ప్రాంగణంలో మీ పరస్థితి ఎంటో మీరు తెలుసుకోవాలని హెచ్చరించారు.కేసీఆర్ కి తాత ఈ రేగా కాంతారావు ఆనాడు కేసీఆర్ దళిత ముఖ్యమంత్రి అని తెలంగాణను మోసం చేస్తే ఈ నాడు పినపాక ప్రజా జీవితాలను ప్రజా ఓట్లను అమ్ముకొని పినపాక ప్రజానీకాన్ని మోసం చేశావు అని వారు ముక్తకంఠంతో ఘాటైన వ్యాఖ్యలు చేశారు.




## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**మఠంపల్లి,విశాలభారతి:**ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని టీయూడబ్ల్యూజే ( ఐజేయు) యూనియన్ సూర్యాపేట జిల్లా మఠంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవపంగు బాబు కోరారు. మంగళవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్లుగా జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను విస్మరించినాదన్నారు. గతంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. జిల్లాలో ఒక్క హుజూర్ నగర్ లో తప్ప మిగతా 22 మండలాలలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని మండలాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, రాష్ట్రంలోని అన్ని కార్పొరేటు వైద్యశాలలో ఆ హెల్త్ కార్డులు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు విద్యాబోధనలో 50% రాయితీ ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి హామీలు అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రైల్వే ప్రయాణంలో 50 శాతం సబ్సిడీపై పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన రైల్వే పాసులను వెంటనే పునర్ధరించాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా అణచివేతకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన జర్నలిస్టులను నిర్లక్ష్యం చేయడం సరైన విధానం కాదని అన్నారు. సీమాంధ్ర పాలనలో అన్యాయం జరిగిందని తెలంగాణ కోసం పోరాడితే ఇక్కడ కూడా సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోప్రెస్ క్లబ్ మండల ఉపాధ్యక్షుడు డి. పృథ్వి రాజ్, ప్రధాన కార్యదర్శి గోలి లచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి పశ్య అనిల్ రెడ్డి, కోశాధికారి కర్నాటి తరుణ్ రెడ్డి, సహాయ కార్యదర్శులు దేవపంగు ప్రవీణ్ కుమార్, బి కర్ణాకర్,సహాయ కార్యదర్శులు యస్ కె ఉమర్, ఎదురు ఎల్లయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు యస్.పి గా నాగేశ్వరరావు

**సూర్యాపేట,విశాలభారతి:**సూర్యాపేట జిల్లా పోలీసు అదనపు యస్.పి గా నాగేశ్వరరావు నియమితు లయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. యస్.పి శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బంది సంక్షేమానికి, సమాజంలో శాంతిభద్రతల రక్షణకు కృషి చేయాలని యస్.పి సూచించారు.





## ప్రజల్లో విప్లవాన్ని రగిలించిన ధీరుడు కాచం

**చిట్యాల,విశాలభారతి:**తెలంగాణ సాయుధ పోరాటం లో ప్రజల్లో విప్లవాన్ని రగిలించిన ధీరుడు కాచం కృష్ణమూర్తి అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. మంగళ వారం నాడు చిట్యాల మండలం నేరడ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరము నాయకులు మాట్లాడుతూ నాటి భూస్వామ్య రజాకారు దౌర్జన్యాలను ఎదిరించేలా ప్రజల్లో విప్లవాగ్ని రగిలించిన ధీరుడు, ప్రజల కోసం అనేక ఆటుపోట్లు నిర్బంధాలను అధిగమించి పీడిత ప్రజల పక్షాన నిలిచిన ప్రియతమనేత కృష్ణమూర్తి అని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, చిట్యాల మండల అధ్యక్షులు కల్లూరి కుమార స్వామి, నాయకులు, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.





# నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలి

- రాజ్ భవన్ ముట్టడించిన ఎస్ఎఫ్ఐ నేతలు
- విద్యార్థులపై పోలీసులు దాడి,అక్రమ అరెస్టులు.
- నేడు అక్రమ అరెస్టులు ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష్య,కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు



**హైదరాబాద్,విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో ఎలాంటి చర్చ జరపకుండా కరోనా సమయంలో పార్లమెంట్లో బిల్లు పెట్టి చర్చ లేకుండా ఆమోదింపజేసిన నూతన జాతీయ విద్యావిధానంతో ప్రభుత్వ విద్యరంగం సంక్షోభంలోకి పొయి కార్పొరేట్, ప్రైవేట్ రంగాన్ని విద్యరంగాలోకి తీసుకుని వచ్చే ఈ జాతీయ విద్యావిధానం 2020 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా అమలు చేయడాన్ని నిరసిస్తూ " తెలంగాణ రాజ్ భవన్" ముట్టడి నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు లు మాట్లడుతూ నూతన విద్యావిధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకుని వచ్చే విద్యా విధానం ప్రాధమిక స్థాయిలో ఫౌండేషన్ కోర్సు పేరుతో అంగన్వాడీ వ్యవస్థ రద్దు చేసి విద్యారంగాన్ని మరింత కార్పోరేట్ శక్తుల చేతిలోకి వెళ్తుందన్నారు.పాఠశాల విద్య మధ్యలోనే చదువు మాని కుల వృతులు చేసుకోవడానికి వాళ్ళు యే పనినైనా చేసుకోని మళ్ళీ వచ్చి చదుకోవచ్చు అనే పేరుతో వృతివిద్యాకోర్సులను తీసుకోవచ్చు అనే క్లాజ్ మరింత డ్రౌపట్స్ పెరగడానికి అవకాశం ఉందని తెలిపారు. యూనివర్శిటీలలో పరిశోధనలు చేయడానికి అవకాశం లేకుండా ప్రభుత్వ యూనివర్శిటీలుతోడు ఎనైనా ప్రైవేట్ యూనివర్శిటీలను ఎర్పాటు చేసుకోవచ్చుననే నిర్ణయం వల్లన మరింత ప్రైవేటీకరణ జరుగుతుందన్నారు. వీదేశీ యూనివర్శిటీలు తెవడం మూలంగా ఈ దేశ విద్య రంగం మరింత దిగజారి భారీ ఫీజులు పెరిగి, సామాజిక న్యాయం లేకుండా పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతారని,తెలంగాణ రాష్టానికి రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం అనేక హామీలను ఇచ్చిందని రాష్ట్రానికి గిరిజన యూనివర్శిటీ,ఐఐఎం, ఐఐటీలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రం విడిపోయి10సంవత్సరాలు అవుతున్న విభజన హామీలను అమలు చేయలేదని తక్షణమే ఉన్నత విద్యాసంస్థలు అమలు చేయాలన్నారు.
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు లతో సహా 61 మంది నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి 03 పోలీసు స్టేషన్స్ లో నిర్బంధించారు. తెలంగాణ ప్రభుత్వం బిజెపి పై పోరాడుతుంది అంటునే ఎన్.ఇ.పి.కి వ్యతిరేకంగా పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకత్వాని అరెస్టులు చేయిస్తున్నారన్నారు.అక్రమ అరెస్టులు విద్యార్థులపై పోలీసులు దాడిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రేపు ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ పిలుపునించింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు ఎం.మమత, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికోండ రవి, సంతోష్ రాథోడ్, కె.ప్రశాంత్,రాష్ట్ర సహాయ కార్యదర్శులు కె.అశోక్ రెడ్డి,బి.శంకర్, హైదరాబాద్,మేడ్చల్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లెనిన్, కార్తీక్, కె.వై.ప్రణయ్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు రవినాయక్,రమ్య, రమేష్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నాయకులు విద్యార్థి నేతలు పాల్గొన్నారు.



## డ్రైనేజీ వ్యవస్థను రిపేర్ చేయించే విషయంలో ప్రభుత్వం మొద్దు నిద్రను వీడాలి

జనసేన శేరిలింగంపల్లి ఇంఛార్జి డాక్టర్ మాధవరెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**జనసేన శేరిలింగంపల్లి నియోజవర్గ ఇంచార్జ్ డాక్టర్ మాధవ రెడ్డి ఆధ్వర్యంలో చందానగర్ అండర్ పాస్ బ్రిడ్జి డ్రైనేజీ సమస్యపై మంగళవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పర్యటించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ పొద్దున లేస్తే హైదరాబాద్ను విశ్వనగరంగా తీర్చిదిద్దామని ప్రగల్భాలు పలికే ప్రభుత్వ పెద్దలు వాస్తవానికి సామాన్యులు,బీద,బడుగు బలహీన వర్గాల జీవన విధానాల్లో మెరుగు పడటం కోసం అయితే ఎటువంటి కృషి చేయడం లేదన్నారు.మన శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి అయితే పన్నుల రూపంలో రాష్ట్రంలో అధిక ఆదాయం మన నుండి చెల్లిస్తున్నాం కానీ శేరిలింగంపల్లి అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులు అయితే కేటాయించటం లేదన్నారు.చందానగర్ అండర్ పాస్ ల ద్వారా రోజుకు వేలాది మంది ప్రయాణిస్తుంటారు. అయితే వర్షాలు వచ్చినప్పుడల్లా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నదని ఇదే విషయాన్ని వినతి పత్రాల ద్వారా ఇప్పటికే పలు మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయినప్పటికీ, అధికార యంత్రాంగం మొద్దు నిద్ర వీడటం లేదు,ఎన్నికల సమయాల్లో కాకుండా ఇటువంటి సమయాల్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ నియోజకవర్గం అంతా తిరిగితే ప్రజలు సమస్యలు తెలుస్తాయని హితవు పలికారు. వెంటనే చందానగర్ అండర్ పాస్ ల డ్రైనేజ్ వ్యవస్థను రిపేర్ చేయించి, శాశ్వత పరిష్కారం కొరకు కృషి చేయాలని కోరారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఆధ్యర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ ముదిరాజ్,హనుమంత్ నాయక్,గాంధీ,సాజిద్,రఘు, తదితరులు పాల్గొన్నారు.



## చోరీ ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**అనంతగిరి,విశాలభారతి:**అనంతగిరి మండలం పరిధిలో ఉన్న అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల నందు జరిగిన చోరీ కి సంబంధించి జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ పోలీసు సిబ్బంది, టెక్నికల్ టీం సిబ్బందితో కలిసి చోరీ ప్రదేశాన్ని మంగళ వారం పరిశీలించారు. చోరీ జరిగిన విధానాన్ని దొంగ వచ్చిన మార్గాలను ఎస్పీ పరిశీలించారు. ఇందులో భాగంగా లాకర్ రూమ్ లను పరిశీలించారు. కళాశాల మేనేజ్మెంట్ ను ప్రశ్నించి ఎవరిపై అనుమానాలు ఉన్నాయా అని లాకర్ వివరాలు ఎవరెవరికి తెలుసు అని అడిగి తెలుసుకున్నారు.
అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. సీసీటీవీ ఆధారాలు సేకరించాలని అన్ని మార్గాలలో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించి అనుమానితులు ఎవరైనా ఉంటే వారిని అదుపులోకి తీసుకోవాలని కోదాడ డీఎస్పీ ప్రకాష్ ను ఆదేశించారు. చోరీకి పాల్పడ్డ దొంగలను త్వరగా గుర్తిస్తామని, దొంగతనానికి గురైన సోత్తుని రికవరీ చేసి కేసును త్వరగా చేదిస్తామని అన్నారు. ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్స్, టెక్నికల్ టీమ్స్ చోరీ జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి ఆధారాన్ని గుర్తించాలని, ఏ ఒక్క చిన్న విషయాన్ని కూడా వదిలిపెట్టి వద్దని ఆయన ఆదేశించారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించాలని కోరారు. ఎస్పీ వెంట డిఎస్పి ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, కోదాడ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి, కోదాడ పట్టణ సిఐ రాము, అనంతగిరి ఎస్సై, టెక్నికల్ టీం, సిసిఎస్, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్స్ సిబ్బంది ఉన్నారు.

## రహదారిని బాగు చేపిస్తున్న మదీనా యూత్



**మఠంపల్లి,విశాలభారతి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన మదీనా యూత్ అధ్యక్షడు పెద్ద జాఫర్, ఉపాధ్యక్షుడు యస్ డి తాజుద్దీన్ ఎలక్ట్రికల్ కార్యవర్గం సభ్యులు రఘునాథపాలెం గ్రామంలోని ఊర చెరువు పక్కన పంట పొలాలకు వెళ్లే రహదారి అస్తవ్యస్థం గా ఉండడంతో రైతుల పరిస్థితి చూసి చలించి గ్రామానికి చెందిన మదీనా యూత్ సభ్యులు తమ స్వంత ఖర్చులతో రహదారి కి మరమ్మతులు చేయించారు.ఈయొక్క మహోన్నత కార్యక్రమానికి సహాయ సహకరాలు అందించినమజీద్ కమిటీ అధ్యక్షులు పఠాన్ హాఫీజ్ ఖాన్,రఘునాథపాలెం యం పి టి సి గుండా బ్రహ్మరెడ్డి,గ్రామ పెద్దలకు ధన్యవాదములు తెలిపారు.



## కాకతీయ కాలువకు నీటి విడుదల



**బాల్కొండ,విశాలభారతి:** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు ప్రాజెక్టు అధికారులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం నీటిని విడుదల చేశారు.ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 1000 క్యూసెక్కులు నీటిని విడుదల చేసి క్రమంగా 3500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091అడుగులు (90టీఎంసీ)లు కాగా ప్రస్తుత నీటిమట్టం 1089 అడుగుల (84టీఎంసీ)ల నీటి నిల్వ ఉందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి సరస్వతి కాలువకు 300 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 100 క్యూసెక్కులు,ఎస్కేప్ గేట్ ద్వారా 4500 క్యూసెక్కుల ఔట్ ఫ్లో వెళ్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చక్రపాణి ప్రాజెక్టు ఈఈ ,డిసిసిబి డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మెండోరా ఎంపిపి సుకన్య కమాలకర్,కోఅప్షన్ సభ్యుడు బాబా,పోచంపాడ్ సర్పంచ్ మిస్బా,బుస్సపూర్ సర్పంచ్ గంగారెడ్డి, ప్రాజెక్టు డీఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

## నడిగూడెంకు అంబులెన్స్ మంజూరు

**నడుగూడెం,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం మంజూరు చేసిన అంబులెన్సులలో నడిగూడెం మండలం లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రజల సౌకర్యార్థం నూతనంగా అంబులెన్స్ ను మండలానికి కేటాయించినట్లు సమాచారం. ఇటీవల కోదాడకు చెందిన జలగం సుధీర్ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు అంబులెన్స్ కొరకై వాట్సాప్ ద్వారా వినతి చేయగా స్పందించిన మంత్రి మండలానికి అంబులెన్స్ కేటాయించి నట్లు తెలిసింది.రెండు మూడు రోజుల్లో అంబులెన్స్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. మండలానికి అంబులెన్స్ మంజూరు కావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





## 'శివకుమార్ కుటుంబానికి అండగా...'

**తుర్కయంజాల్, విశాలభారతి:** యాచారం మండలం కుర్మిద్దలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు శివకుమార్ కుటుంబానికి తన స్నేహితుడు, జర్నలిస్టు శ్రీనివాస్ అండగా నిలిచారు. శివకుమార్ 5 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ తనవంతుగా రూ. 10 వేల రూపాయల ఆర్థిక సాయం శివకుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. శివకుమార్ రోడ్డు ప్రమాదంలో కోల్పోవడం బాధాకరమని శ్రీనివాస్ అన్నారు. దాతలు ముందుకు వచ్చి శివ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజ్యోతి యూత్ అధ్యక్షులు పంది ప్రభు, యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ అంటేనే అగ్రికల్చర్ హబ్

- రూ.120.89 కోట్లతో కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు
- నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం
- 10వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు
- ఎస్ ఆర్ ఎస్ పీ రివర్స్ పంపింగ్ నీళ్ల ఆధారంగా లిఫ్టుల నిర్మాణం
- సాకారమైన రైతన్నల చిరకాల వాంఛ
- ఈ లిఫ్టులు అన్నదాతలకు కేసీఆర్ గిఫ్ట్
- పెద్ద రైతు కేసీఆర్ రుణం ఎప్పటికీ తీర్చుకోలేం
- ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హర్షా తిరేకాలు



**ఆర్మూర్, విశాలభారతి:**

ఆర్మూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

నియోజకవర్గ పరిధిలోని మచ్చర్ల, జోర్పూర్, కుద్వన్పూర్, కంఠం, చిక్లి , గుంజిలి గ్రామాలకు నూతన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మంజూరు చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం 120 కోట్ల 89 లక్షలు రూపాయలు మంజూరు చేసింది.

ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణాల ద్వారా 10 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందనుంది. మచ్చర్ల, జోర్పూర్, కుద్వన్పూర్ లలో రూ. 40 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న కొత్త లిఫ్టుల నిర్మాణం ద్వారా దాదాపు 5వేల ఎకరాల వ్యవసాయ ఆయకట్టుకు సాగునీరు అందనుంది.


అలాగే కంఠం,చిక్లి, గుంజిలి లలో రూ.80 కోట్ల 39 లక్షలతో నిర్మించే కొత్త లిఫ్టుల ద్వారా మరో 5 వేల ఎకరాల వ్యవసాయ ఆయకట్టుకు లబ్ది చేకూరనున్నది. ఎస్ ఆర్ ఎస్ పీ రివర్స్ పంపింగ్ నీళ్ల ఆధారంగా ఈ లిఫ్టుల నిర్మాణం జరగనుంది.కొత్త లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టుల మంజూరుతో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం వల్ల తమ చిరకాల వాంఛ సాకారమైందని ఆయా గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఆర్మూర్ కు కొత్త లిఫ్టులు అన్నదాతలకు కేసీఆర్ గిఫ్ట్: ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

ఆర్మూర్ నియోజకవర్గంలో కొత్తగా మంజూరైన లిఫ్టులు అన్నదాతలకు కేసీఆర్ ఇచ్చిన గిఫ్ట్ అని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.మా పెద్ద రైతు కేసీఆర్ రుణం ఎప్పటికీ తీర్చుకోలేం ఆర్మూర్ అంటేనే అగ్రికల్చర్ హబ్ తిండిగింజల బాండాగారం ఆర్మూర్ నియోజకవర్గం.నూతన లిఫ్టులు మంజూరు చేసిన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఆయనకు పాదాభివందనం చేస్తున్నా అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వంగాలవెంకన్న గౌడ్.. మంగళవారం హైదరాబాదులోని నూతనంగా ఎంపికైన ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# టీఎస్ జేఏ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కొరివి సతీష్ యాదవ్ నియామకం

**సూర్యాపేట,విశాలభారతి:** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కొరివి సతీష్ యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు నియామక పత్రం అందజేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సతీష్ యాదవ్ కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు యాదగిరి తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి కోసం జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాల్సిందిగా సతీష్ కు సూచించి ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల స్థాయి నుండి అంచలంచెలుగా బాధ్యతలు అప్పగిస్తూ ఈనాడు రాష్ట్రస్థాయి కమిటీలోకి ఎంపిక చేసి స్థానాన్ని కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి కి అదేవిధంగా రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి కోసం జర్నలిస్టుల సంక్షేమం కోసం చేసే ఉద్యమంలో అవిశ్రాంతంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రామచంద్ర రాజు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛత పై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

**కెవికె సీనియర్ శాస్త్రవేత్త బి.లవ కుమార్**

**గరిడేపల్లి,విశాలభారతి:** స్వచ్ఛత పై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కెవికె సీనియర్ శాస్త్రవేత్త బి. లవకుమార్ అన్నారు .మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి పరిధిలోని కె.వి.కె లో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో భాగంగా కేవీకే ఆఫీస్ ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను, కలుపు మొక్కలను శాస్త్రవేత్తలు, ఆఫీస్ సిబ్బంది, శిక్షణ పొందుతున్న మహిళా రైతులు కలిసి తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను రిసైక్లింగ్ చేయాలని ,ఇతర కుళ్ళింపబడే వ్యర్థాలను ముఖ్యంగా కలుపు మొక్కలు, గడ్డి, ఆకులు మొదలగు వాటిని కంపోస్టింగ్ చేసి పంట పొలాలలో ఎరువుగా వాడుకోవాలని అన్నారు. స్వచ్ఛ భారత్ సాధనకు గాను ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా వారి వారి కార్యాలయ పరిసరాలలో, ఇంటి పరిసరాల్లో శుభ్రత, గ్రామాలలో పరిశుభ్రత పాటించాలని తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా వేయాలని తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజలకు దోమల ద్వారా ఆశించే వివిధ రోగాలైన డెంగ్యూ మరియు మలేరియా నుండి కాపాడుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు సి.హెచ్ .నరేష్, ఏ. కిరణ్, డి. నరేష్, టి. మాధురి, డి. ఆదర్శ్, యన్. సుగంధి , కెవికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






# ప్రముఖులకు మోడీ పాలన గురించి వివరించిన సంగప్ప

**నారాయణఖేడ్,విశాల భారతి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలన సందర్భంగా జన సంపర్క్ అభియాన్ లో భాగంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జన వాడే సంగప్ప నారాయణ ఖేడ్ లో పలువురు ప్రముఖుల తో భేటీ అయ్యారు. సంపర్క్ సే సమర్థన్ కార్యక్రమం సందర్భంగా నారాయణఖేడ్ లో ప్రముఖ వ్యాపార సంస్థ లక్ష్మి ఇంజనీరింగ్ యజమాని బూస అశోక్ గారిని, ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకటేశం గారిని కలిసి మోడీ పాలనకు సంబంధించిన మ్యాగజిన్ ను అందించారు. తొమ్మిదేళ్లలో మోడీ గారు దేశంలో తెచ్చిన విప్లవాత్మక మార్పులను, ప్రపంచ దేశాల్లో దేశానికి గౌరవాన్ని పెంచిన విధానాన్ని సంగప్ప వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సంగప్ప వెంట బీజేపీ నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, సీనియర్ నాయకులు సంజు పాటిల్, సగనాకర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# తల్లిపాలు బిడ్డకి శ్రేష్ఠమైనవి

**చిట్యాల,విశాలభారతి:** తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవి అని డిడబ్ల్యూ ఓ కృష్ణవేణి అన్నారు. చిట్యాల పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వారోత్సవాల్లో డిడబ్ల్యూఓ కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రు పాలు పట్టించాలని బిడ్డకు ఇది మొదటి టీకా లాగా పనిచేస్తుంది బిడ్డకు చాలా శ్రేష్టమైనవి అని అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయని బిడ్డ మనుగడుకు అభివృద్ధికి అవసరమైన పోషకాలు అందిస్తాయని అన్నారు. అనంతరం మండల వైద్యాధికారి డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత, ఏసీబీవో వెంకటమ్మ, హెల్త్ సూపర్వైజర్ నరసమ్మ, సీహెచ్ వో కళ్యాణ్ చక్రవర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గర్భిణీలు పాల్గొన్నారు.

# రోడ్డు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

**ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు S.K చాందు**



**రామన్నపేట,విశాలభారతి:** రామన్నపేట పట్టణ కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా D E నజ్మా బేగం పరిశీలించడం జరిగింది. పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు S K చాందు మంగళవారం ఆర్ అండ్ బి D E ని కలిసి రామన్నపేట టౌన్ లోని పోలీస్ స్టేషన్ నుండి పాత సినిమా టాకీస్ వరకు డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండడం వలన డ్రైనేజీ పైపులు పగిలి కలుషిత మురికి నీరు వర్షపు నీరు రోడ్డుపైకి రావడం జరుగుతుంది. దానివలన రోడ్డుపై వెళ్తున్న పాదాచారులకు మరియు వాహనదారులకు దుర్వాసన ఇబ్బందికరంగా మారుతుందని సమస్యను వివరించగా డి ఈ వెంటనే స్పందించి చిన్న కల్వర్టు లేదా పైప్ లైన్ వేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. డి ఈ హామీ ఇవ్వడంతో S K చాందు హర్షం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు భైరవుని లక్ష్మణ్ జల్ల వెంకటేశం సతీష్ ఈశ్వర్ తదితరులు ఉన్నారు.




# రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలందరూ ఐకమత్యంతో ఉండాలి

**టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడిపల్లి,విశాలభారతి:** తెలంగాణలోని బీసీలందరూ ఐకమత్యంగా ఉండి రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.బాలాపూర్ రోడ్డు లోని వైఎంఆర్ గార్డెన్స్ లో బిసి ఐక్యవేదిక సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ వీహెచ్, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు నంది కంటి శ్రీధర్,టీపీసీసీ ప్రధాన కరదర్శి సరిత వెంకటేష్ లు హాజరైనారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బిసి యువకులకు ఎటువంటి స్వయం ఉపాధి పథకాలు లేక, నియామకాలు లేక అడుగడుగున అవమానమే జరుగుతుందని జనాభా దామాషా ప్రకారం రాష్ట్రంలో 54 శాతంగా ఉన్న బీసీలను కొంతమంది అల్ప సంఖ్యాకులుగా ఉన్నవారు నియంత్రణ చేసే పరిస్థితి తయారయిందని,రానున్న రోజుల్లో బీసీలకు దామాషా ప్రకారం సంక్షేమ పథకాలు రూపొందించి అన్నింటిలోనూ బీసీలకు ప్రాధాన్యత నివ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే బీసీలంతా ఏకమై తమ హక్కులను సాధించుకునేందుకు ఉద్యమానికి సిద్ధమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.





# నిజాయితీ గల కమిషనర్ని బదిలీ చేయించిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జదిగుడా కార్పొరేషన్ కి గత రెండు నెలల క్రితం కమిషనర్ గా వచ్చి బాధ్యతలు స్వీకరించిన వంశీకృష్ణని ఆకారణంగా ట్రాన్స్ఫర్ చేయించిన మంత్రి మల్లారెడ్డి మరియు పీర్జదిగుడా కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని నిజాయితీగా పనిచేస్తున్న అధికారిని , ప్రజలు తన దగ్గరికి తీసుకు వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించుతూ ప్రజల మన్ననలు పొందుతున్న కమిషనర్ని కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు,మేయర్ మాట వినడం లేదని తాము చేసే అక్రమాలకు అడ్డుపడుతున్న కమిషనర్ ని అన్యాయంగా బదిలీ చేయించినందుకు నిరసనగా ఉప్పల్ డిపో వద్ద దిష్టిబొమ్మ దహన కార్యక్రమం జాతీయ జనతా పార్టీ తరపున నిర్వహించడం జరిగింది. పీర్జాదిగూడ కార్పొరేషన్ అధ్యక్షుడు నమిలికొండ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి విజయ్ కుమార్. జిల్లా అధికార ప్రతినిధి జైపాల్ రెడ్డి. నాయకులు గీతారం. సుజాత నాయుడు. రాణి సుధాకర్. శాడకొండ కరుణాకర్ రెడ్డి. పల్లె బాలరాజు గౌడ్. రమేష్ చారి. ఆకుల కమలాకర్. కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి మెట్టు మహేందర్ రెడ్డి. గిరి గౌడ్. ప్రవీణ్ రెడ్డి. స్వరూప్. కర్ణాకర్ రెడ్డి. గిరిబాబు. ప్రభాకర్ రెడ్డి. నల్లపు శ్రీనివాస్. వాకిటి బాల్రెడ్డి. మోహన్ యాదవ్. నవనీత లచ్చిరాం. సుధాకర్ చారి. మాధవి. నవ్య. సుగుణ రెడ్డి. భాస్కర్ రెడ్డి. వీరయ్య. యువ మోర్చా నాయకులు సంకీర్త. గుణాకర్. జానీ. సాయినాథ్. వంశీ సాయి పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ స్వప్నను సన్మానించిన పలువురు నాయకులు

**జఫర్ గడ్,విశాలభారతి:** జనగామ జిల్లా జాఫర్గడ్ మండలంలో తహసిల్దార్ గా పదవి బాధ్యతలను నిర్వహిస్తూ ఇటీవల బదిలీల్లో భాగంగా నల్లగొండ జిల్లాకు వెళుతున్న తహసిల్దార్ స్వప్నను మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించి వారు గతంలో మండలానికి అందించిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది.కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి,బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బానోతు రాజేష్ నాయక్, ఎంపీటీసీల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి ,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సొంటిరెడ్డి సంపత్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు గోనె జయపాల్ రెడ్డి, గాదెపాక అనిత సుధాకర్ బాబు,భూక్య పార్వతి రవి, మేడిపల్లి రాజేశ్వరి శ్రీనివాస్, బాదావత్ దేవి రవి,కొనాయి చెలం ఎంపీటీసీ బాదావత్ దేవేందర్,మాజీ సర్పంచులు ఎల్మకంటి స్వామి,గడ్డం ధనంజయ్,మరేపల్లి ప్రభాకర్,గాదే బాబు, గాదెపాక చిరంజీవి, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎలుమకంటి నాగరాజు,మండల అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతులు కల్పించాలి

- **తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్..**

**హైదరాబాద్‌విశాల భారతి:** ప్రభుత్వ శాఖల్లో వివిధ క్యాడర్లో పెండింగ్లో ఉన్న పదోన్నతులను వెంటనే చేపట్టి కల్పించాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్ అన్నారు. ఈ మేరకు పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఐఏఎస్ అధికారి అనిల్ కుమార్ ను జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్ తో కలిసి ముజీబ్ కలిశారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న పదోన్నతుల గురించి వివరించి మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ సీనియర్ అసిస్టెంట్ సూపరిడెంట్ డిప్యూటీ తాసిల్దార్ ఇతర పోస్టులు చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని కోరారు. జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లను చేస్తానని మిగిలిన ప్రమోషన్లను అతి త్వరలో పరిష్కరిస్తామని కమిషనర్ అనిల్ కుమార్ తెలిపారని ముజీబ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పౌరసరాపరాల శాఖ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సుధీర్, శ్రీవిద్య సాగర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మొండికుంటలో డ్రంక్ అండ్ డ్రైవ్



**అశ్వాపురం,విశాల భారతి :** మద్యం తాగి వాహనాలు నడుపుతూ ఎన్నో ప్రమాదాలు చేస్తూ ఎంతో మందిని బలి తీసుకుంటున్నారు. మందు బాబులు దీనివల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయి. ఆ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో ఎస్సై సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వాహనదారులను ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులతో ఎస్సై సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎవరు కూడా మద్యం తాగి వాహనాలు నడపవద్దని ప్రమాదాలకు గురికా వద్దని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మందు తాగి డ్రైవ్ చేయడం నేరమని ఎన్నిసార్లు చెప్పినా మందుబాబుల తీరు మాత్రం మారడం లేదన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వలన వారి ప్రాణాల్ని కాకుండా రోడ్డుపై వెళ్లే ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని అన్నారు. మైకంతో వాహనాలను తోలుతూ యమ కింకరులైతున్నారన్నారు. అమాయక పాదచారుల ప్రాణాలని గాల్లో కలిపేస్తున్నారన్నారని వారు హెచ్చరించారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు వాహానానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, తదితర అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## ట్రాక్టర్ నడుపుతూ వీధివీధికి చెత్తను సేకరిస్తున్న గ్రామ సర్పంచ్



**దేవరుప్పుల విశాల భారతి:** గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మండల ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్ గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న తరుణంలో గ్రామంలో పేరుక పోయిన చెత్తను తనే స్వయంగా కూలి ట్రాక్టర్ డ్రైవర్ తో నడుపుతూ వీధివీధికి తిరిగి రోడ్ల పై ఉన్న చెత్తను సేకరించారు. అసలే వర్షాకాలం చెత్త పేరుక పోయి దుర్వాసన వేదజల్లడమే కాకుండా వర్షాకాలంలో వచ్చే వ్యాధులు ప్రభలిల్లి ప్రజలు అనారోగ్యానికి గురైతారని నిర్ణయించుకొని తానే నడుంబిగించి ఇలా ప్రజా సేవలో లీనమై శుభ్రత పరిశుభ్రత అనే నినాదంతో ముందుకు దూసుకెళ్తున్న గ్రామ సర్పంచ్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

**పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్**



**మహబూబాబాద్ కురవి ,విశాల భారతి:** కురవి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిధిలావస్థకు చేరాయి అన్నారు. అలాగే చాలా పాఠశాలలలో విద్యార్థులకు మూత్రశాలలు లేవు అని, మండలంలో మన ఊరు మన బడి కార్యక్రమం అన్ని పాఠశాల వర్తింపజేయాలన్నారు. పాఠశాలలో ఖాళిగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మన ఊరు మన కార్యక్రమం కాంట్రాక్టర్ల పాలు అయిందని, మండలంలో ఉన్న పాఠశాలలకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టీకాలు

**బాల్కొండ,విశాలభారతి:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో భీమ్‌గల్ మండలంలోని గోన్ గొప్పుల గ్రామంలో నట్టల,వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ కృష్ణ తెలిపారు. గ్రామంలో గో జాతి పశువులకు 54,గేదజాతి పశువులకు 163 ఉచిత నట్టల నివారణ టీకాలు,గొర్రెలకు (1938) నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు హన్మంత చారి,ఎంపిటిసి చారి,గొల్ల కురుమ సంఘం మండల అధ్యక్షుడు నరేష్,సిబ్బంది నరేష్, సంతోష్,గోపాల మిత్ర,రమేష్,సుమన్ పాల్గొన్నారు.



# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షనీయం






**తొర్రూరు డిపో మేనేజర్ పరిమళ**

**తొర్రూరువిశాల భారతి:** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షనీయమని, సీఎం కేసీఆర్ నిర్ణయంతో ఆర్టీసీ ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని తొర్రూరు డిపో మేనేజర్ పరిమళ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయడానికి హర్షిస్తూ ఆర్టీసీ ఉద్యోగులు మంగళవారం డివిజన్ కేంద్రంలోని డిపోలో సంబరాలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

**ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ....**

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంతో ప్రతి ఐదు సంవత్సరాలకోసారి వీరికి కూడా పీఆర్సీ అమలు కానుందని, ప్రభుత్వ బెనిఫిట్స్ కూడా అందనున్నాయన్నారు. ఆర్టీసీని సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించడంతో కార్మికులతో పాటు ఆర్టీసీ రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. కొత్త బస్సుల ఏర్పాటు, డిపోలో సౌకర్యాల ఏర్పాటు తదితర నిర్ణయాలు కూడా తీసుకునే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. కేబినెట్ మీటింగ్‌లో ప్రభుత్వం టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని నిర్ణయించడం హర్షనీయమన్నారు.

ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ...2011లో సకల జనుల సమ్మె సమయంలో ఇచ్చిన హామీ, తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్రను గుర్తించి సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో మమ్ములను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం మరిచిపోలేమన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను పట్టించుకోలేదన్నారు.. తెలంగాణ ఏర్పడినంకనే మాకు న్యాయం జరిగిందని, ప్రభుత్వ శాఖలకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన కేసీఆర్.. మా కష్టాన్ని గుర్తించి 44 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాడన్నారు. అంతకు ముందు వరకు మా బతుకులు దుర్భరంగా ఉండేవని, ఇప్పుడు ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల మాకు చాలా ప్రయోజనం జరుగుతుందన్నారు. 2019లో మేం సమ్మెకు వెళ్లినప్పుడు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్నదే మా ప్రధాన డిమాండ్ ఉండేదని, అప్పుడే సీఎం కేసీఆర్ మాకు సూచన ప్రాయంగా హామీ ఇచ్చాడన్నారు. ఆ హామీని నిలబెట్టుకున్నడన్నారు. ప్రతి ఆర్టీసీ ఉద్యోగి కుటుంబం సంబురాలు చేసుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఎస్టిఐ రజిత రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు మల్లికార్జున్, సమ్మద్,తిరుమల్ రావు,ఆర్ఎస్ కుమార్, ఎన్ వి ఎం చారి, నారాయణ,ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## 'పాఠశాలల ఉన్నతిపై దృష్టిపెట్టాలి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ప్రభుత్వ పాఠశాలల్లోకి మీడియాను, విద్యార్థి సంఘాలను, రాజకీయ నాయకులను రానివ్వొద్దని పాఠశాల కమిషనర్ దేవసేన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూర్తి గౌడ్, ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బడే సాహెబ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్కూళ్లను అనేక సమస్యలు వెంటాడుతున్నాయని, ప్రభుత్వాధికారులు వాటిపై దృష్టిపెట్టాలని వారు సూచించారు. తప్పుడు పాలనను ప్రశ్నిస్తున్నందుకే నియంత ధోరణిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. దేవసేన తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేదంటే విద్యార్థి సంఘాలతో కలిసి ఉమ్మడి కార్యాచరణను ప్రకటిస్తామని డిమాండ్ చేశారు.



## కనుల పండుగగా మహా సుదర్శన నారసింహ హోమం

**కోదాడ,విశాలభారతి:** కోదాడ పట్టణ పరిధి తమ్మర బండ పాలెంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆలయలో వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సుదర్శన నారసింహ హోమంలో పాల్గొన్న కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ ముందుగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణములో నిర్వహించిన శ్రీ సుదర్శన నారసింహ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తరువాత మన ముఖ్యమంత్రి కెసిఆర్ దేవాలయాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేస్తున్నారు అని, ఆ నరసింహ స్వామి అనుగ్రహంతో కోదాడ పట్టణ వాసులు అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలుతో విరాజిల్లుతూ ఉండాలి అని కోరుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయం అందజేత

**దేవరుప్పుల విశాల భారతి:** బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నాడు ప్రముఖ పారిశ్రామికవేత్త, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ .ఈ సందర్భంగా పెద్దమడూర్ గ్రామానికి చెందిన సంపంగి సత్తయ్య ఇటీవల మృతిచెందగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులు పరామర్శించి మంత్రి ఎర్రబెల్లి ఆదేశానుసారం యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ సహకారంతో పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, మాజీ సర్పంచ్ బోనగిరి నరసింహ, శ్రీకాంత్ గౌడ్, యువసేన సభ్యులు బోరెం నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు గోడిశాల బిక్షపతి, మానుపాటి ఉపేందర్, చంద్రగిరి సంపత్, దూడల సోమయ్య, గణపాక రవి, ఉంగూరి భాస్కర్ ,జోగు శ్రీశైలం, బొంత కొండయ్య, కొండయ్య, సంపంగి యాదయ్య, యాకాంత చారి పాల్గొన్నారు.



## సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో ఘనంగా
# కాసం కృష్ణమూర్తి 17వ వర్ధంతి

**దేవరుప్పుల విశాల భారతి:** రైతాంగ సాయుధ పోరాటంలో ప్రముఖ భూమిక పోషించి ప్రజల్లో చైతన్యం నింపిన మహనీయుడు కాసం కృష్ణమూర్తి 17వ వర్ధంతిని మండల సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాసం కృష్ణమూర్తి స్వగ్రామం మండలంలోని నీర్మాల గ్రామంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కాసం కృష్ణమూర్తి స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం కొనసాగుతుందని,కాసం ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో పద్యం బిక్షపతి ,ఇంటి వెంకట్ రెడ్డి ,వడ్లకొండ సత్తయ్య ,ఎం హుస్సేన్ ,సింగారపు అయోధ్య ,కాడబోయిన ఆంజనేయులు పాల్గొన్నారు .



## మోడల్ స్కూల్ హాస్టల్ లను ప్రారంభించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు**

**మహబూబాబాద్ ,తొర్రూర్, విశాల భారతి:** నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు మోడల్ స్కూల్ హాస్టలను ప్రారంభించలేదని తక్షణమే మోడల్ స్కూల్ హాస్టలను ప్రారంభించాలని ఎస్ఎఫ్,ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆద్వర్యంలో గుర్తుర్ మోడల్ స్కూల్ హాస్టల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మధు మాట్లాడుతూ మోడల్ స్కూల్ హస్టల్లను ఇప్పటి వరకు ప్రాభించకపోవ వలన విద్యార్థినీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే చాలా మోడల్ స్కూల్ హాస్టల్లలో కరెంట్ సౌకర్యం లేదన్నారు. చాలా హాస్టల్ లో వంట వాళ్లు లేక ప్రారంభించడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్,ఎఫ్,ఐ మండల కార్యదర్శి అమీర్, నాయకులు గుంశావళి, వివేక్, సుదీర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.




## అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సక్రు**

**మహబూబాబాద్ గార్ల, విశాల భారతి:** గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన ప్రజలు రైతులు తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతులను నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అఖిల భారత రైతుకుల సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి .సక్రు అన్నారు .ఈ సందర్భంగా అఖిలభారత రైతుల సంఘం ఆధ్వర్యంలో తుఫానుతో నష్టపోయిన ప్రజల్ని రైతులని ఆదుకోవాలని ప్రభుత్వం స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ గార్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాతో పాటు గార్ల పట్టణంలో ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు.అనంతరం జీ. సక్రు ప్రసంగిస్తూ ఈ వర్షాల వలన గార్ల మండలంలోని అనేక గ్రామాలలో ఇల్లు నీలమట్టంతో పాటు రోడ్లు బాగా దెబ్బ తినడంతో పాటు ఇప్పటికే వరి నారు పోసుకుని మిరపనారులు పోసుకుని పత్తి చేనులు వేసుకుని ఉన్నారని, వర్షాలతో మొత్తం కొట్టుకుని పోయాయని పొలాలలో చేనులలో ఇసుక మేటలు పెట్టాయని దీనితో పంట పండే పరిస్థితి కూడా లేకుండా అయిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ప్రజలు తీవ్రంగా నష్టపోయిన ప్పటికీ ఏ ఒక్క పై అధికారి తిరిగి కూడా ఇంత వరకు చూడకపోవడం విచారకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు సూత్రపు, మనోహర్, మట్టపల్లి. వీరభద్రం, వాంకుడోత్ సక్రు, చిన్న, వీరు, రంగమ్మ, వెంకన్న సర్వయ్య, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై నిఘా పెట్టిన సీరోల్ ఎస్ఐ రమాదేవి



**మహబూబాబాద్ సీరోల్, విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం సీరోల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. రమాదేవి చింతపల్లి, పెద్దలాలు తండాల పై కొద్ది రోజుల క్రితం నాటి నుండి గుడుంబా స్థావరాలు పెడుతున్నారన్నేది పత్రిక సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహబూబాద్ నుంచి సీరోల్ వెళ్లే క్రమంలో పెద్దలాలు తండా మెయిన్ రోడ్డుపై ప్రక్క గల కొన్ని ఇండ్ల పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్,ఐ రమాదేవి మాట్లాడుతూ ఎవరైనా నల్ల బెల్లం రవాణా, గుడుంబా సారాయు అమ్మినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు.

# కేసీఆర్ కు రాష్ట్ర ప్రజల కన్నా రాజకీయాలే ముఖ్యమా..?

- రాష్ట్రాన్ని గాలికొదిలి మహారాష్ట్రలో పర్యటన
- టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్



**పటాన్ చెరువిశాలభారతి :** ముఖ్యమంత్రి కెసిఆర్ కు రాజకీయాల పైన ఉన్న శ్రద్ధ తెలంగాణ ప్రజలపై లేదని, రాష్ట్ర ప్రజల కన్నా రాజకీయాలే ముఖ్యమా అని టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన రామచంద్రపురం పరిధిలోని తన కార్యాలయంలో మాట్లాడారు. వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గత 10 రోజులుగా కురిసిన భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ అతలాకుతలం అయిందని. ప్రకృతి విలయ తాండవం చేయడంతో దాదాపు 60 మంది మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దఎత్తున పంటలు నష్టపోయాయని, ఇళ్లు కూలిపోవడంతో పాటు వేలాది సంఖ్యలో పశువులు మృతి చెందినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను పరామర్శించకుండా సీఎం కేసీఆర్ రాజకీయాల కోసం పక్కన రాష్ట్రమైన మహారాష్ట్రలో పర్యటిస్తున్నారని మండిపడ్డారు. క్యాబినెట్ సమావేశంలో వరద బాధితులకు ఎలాంటి పరిహారాలు ప్రకటించకపోవడం దారుణం అన్నారు. ప్రజల ప్రాణాల కన్నా తనకు రాజకీయాలే ప్రాధనం అన్నట్టు ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్నారని గాలి అనిల్ కుమార్ తెలిపారు.




# పేదల సంక్షేమమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం

- అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పటాన్ చెరు,విశాలభారతి :** నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డిలు అన్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో అమీన్ పూర్ మండలాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతున్నామని తెలిపారు. మండల పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వివిధ గ్రామాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మంజూరైన లక్ష ముప్పై మూడువేల రూపాయల విలువైన చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ వైద్య రంగంలో విప్లవత్మక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. నిరుపేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కృష్ణ, భాస్కర్ గౌడ్, రవి, సీనియర్ నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా గ్రూప్ బాధ్యత అడ్మిన్ దే

**పాలకుర్తి సిఐ దేవనపెల్లి విశ్వేశ్వర్**



**పాలకుర్తి విశాల భారతి:** సెల్ ఫోన్ చేతిలో ఉంది కదా అని ఎప్పుడు పడితే అప్పుడు సోషల్ మీడియా గ్రూపులలో ప్రజల మనోభావాలు దెబ్బ తీసే విధంగా మెసేజ్ లు పెడితే ఆ బాధ్యత గ్రూప్ అడ్మిన్ దే అన్నారు పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వమాట్లాడుతూ ఎదుటివారిని రెచ్చగొట్టే కించపరిచే విధంగా మెసేజ్ లు పెట్టరాదు సమయపాలన లేకుండా గ్రూపులలో మెసేజ్ లు పెట్టి గ్రూపు సభ్యులను ఇబ్బంది పెట్టరాదు గ్రూపులలో మెసేజ్ ను ఫార్వర్డ్ చేసేటప్పుడు నిజా నిజాలు గమనించి ఫార్వర్డ్ చేయాలన్నారు, ఒక సమస్యను గ్రూపులో వెలిబుచ్చేటప్పుడు దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకున్నాకనే గ్రూపులలో పొందుపరచవలెను వ్యక్తి గత విమర్శలు చేయరాదు అన్నారు,పై విషయాలను వివిధ గ్రూపులో ఉన్న అడ్మిన్ లు,సభ్యులు గమనించగలరని లేనిచో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.



# నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మల్ రెడ్డి రంగారెడ్డి

**హైదరాబాద్విశాల భారతి:** టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నంలో విస్తృతంగా పర్యటించారు. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్ట పైన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో 108 అడుగుల పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణం, సత్యనారాయణ స్వామి వ్రతం, హనుమాన్ చాలీసా పారాయణం తదితర కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత పంచాయతీ కార్మికుల సమ్మె దీక్ష శిబిరానికి సంఘీభావం తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు తెలియజేసి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న కక్ష సాధింపు చర్యలను ఎండ కట్టారు. అలానే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ శంకరయ్య అనారోగ్యం కారణంగా ఆయన నివాసానికి చేరుకొని యోగక్షేమాలను తెలుసుకొని అండగా ఉంటానని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు చిలుక మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, ఏదుల పాండు రంగారెడ్డి, జడల రవీందర్ రెడ్డి, నరసింహ, ఆకుల ఆనంద్ కుమార్, పంది పెంటయ్య, చీర యాదమ్మ పాల్గొన్నారు



# 'లక్ష' ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసుకోండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- క్రైస్తవ మైనార్టీలకు పిలుపు



**పటాన్ చెరువిశాలభారతి :** బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకాన్ని ప్రవేశపెట్టిందని, పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అర్హులైన క్రిస్టియన్ మైనార్టీలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. సీఎం కేసీఆర్ ఇప్పటికే దళిత బంధు, బీసీ బంధు పథకాలు ప్రవేశపెట్టి వారి జీవితాల్లో నూతన వెలుగులు తీసుకొని వచ్చారని తెలిపారు. ఈనెల 14వ తేదీలోగా www.tsobmmsgov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కోరారు.



# ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న బాల్ రెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బిసి కాలనీలో బోనాల ఉత్సవంలో భాగంగా సోమవారం రాత్రి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిన్నారం మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి హాజరయ్యారు. నిర్వాహకులు ఆయనకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ కౌన్సిలర్ ఎడ్ల రమేష్, బొల్లారం కౌన్సిలర్లు బీరప్ప యాదవ్, శ్రీకాంత్ యాదవ్, బొల్లారం బి జె పి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి రత్నం కాలనీవాసులు శీను, లడ్డు, నాగరాజు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ IX ద్వారా 35 మంది బాలలకు రక్షణ

**ఎస్పీ డా.వినీత్ జి ఐపిఎస్**



**భద్రాద్రి కొత్తగూడెం, విశాల భారతి :** జులై ఒకటో తారీకు నుండి 31వ తారీకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ IX ద్వారా జిల్లాలో 35 మంది బాలలను సంరక్షించినట్లుగా జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 35 మంది బాలలలో 30 మంది మగ పిల్లలు,05 గురు బాలికలను గుర్తించడం జరిగిందని వరుప్ తెలిపారు.ఇందులో ఇతర రాష్ట్రానికి చెందిన వారు 10 మంది బాలురు,01 బాలిక ఉన్నట్లు తెలిపారు.వ్యాపార సముదాయాలలో,పరిశ్రమలలో మరియు ఇతర ప్రదేశాలలో బాల బాలికలతో పనులు చేయిస్తున్న 28 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని వారు తెలియజేశారు.ఆపరేషన్ ముస్కాన్ ద్వారా సంరక్షించిన బాలబాలికలు 33 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. ఇద్దరిని బాలుర సంరక్షణ గృహంలో అప్పగించడం జరిగిందని అన్నారు.బాలకార్మిక రహిత జిల్లాగా మార్చడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. బాల బాలికలతో ఎవరైనా చాకిరీ చేయించుకుంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.ఆపరేషన్ ముస్కాన్ బృందంలో పనిచేసిన అధికారులను ఈ సందర్భంగా వారు అభినందించారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**దేవరుప్పుల విశాల భారతి:** మాదాపురం గ్రామానికి చెందిన మారసాని ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా టీపిసిసి సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ మంగళవారం ఎల్లమ్మ భౌతిక ఖాయమనికి పూల మాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో బెజగం యాదగిరి, బొందుగుల నాగయ్య, వర్రె పరుశురాములు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్,మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ షబ్బీర్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సజ్జన్,ఎంపిటిసి మహ్మద్ జాకీర్ హుస్సేన్,మాజి సర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రెడ్డి రాజుల రమేశ్,యూత్ నాయకులు గనుపాక నాగరాజు,ఏనుగుతల కొమురయ్య,చిలుకానీ శ్రీశైలం, మాజి సర్పంచ్ లకవత్ దేశ్య, కొడగాని రాంచందర్, వర్రె బిక్షపతి, బెజగం సంజీవ, గుర్రం రామచంద్రు, బెజగం సోమకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్ల ఉపాధికి కృషి చేస్తాం

**డిజిపి అంజనీ కుమార్..**



**హైదరాబాద్ విశాల భారతి:** ట్రాంజెండర్లకు తగిన విధంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని డిజిపి అంజనీ కుమార్ పేర్కొన్నారు. ట్రాంజెండల సమస్యల పరిష్కారం ఉపాధి కల్పన కోసం రాచకొండ కమిషనర్ రేట్ ఆధ్వర్యంలో ప్రజల సంస్థ సహకారంతో వికల్ప్ ప్రత్యేక కౌన్సిలింగ్ సెంటర్ ను ముఖ్యఅతిథిగా అంజని కుమార్ హాజరై కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యకరమైన నేర రహిత సమాజ నిర్మాణంలో కీలకమైన కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి గొప్ప కౌన్సిలింగ్ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు.నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో వికల్ప్ కేంద్రం ప్రముఖ పాత్ర పోషిస్తుందని, సమాజంలో ట్రాంజెండర్లకు కూడా గొప్ప మార్పు తీసుకువస్తుందని అన్నారు. రాచకొండ కమిషనర్ డి.ఎస్ చౌహన్ మాట్లాడుతూ సమాజంలో ట్రాంజెండర్లు బాగమని వారికి అందరూ అండగా నిలబడాలని కోరారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీత కృష్ణన్ మాట్లాడుతూ ట్రాంజెండర్లు సమాజంలో భాగమని వారు కూడా ధైర్యంగా తలెత్తుకొని నిలబడాలన్నారు. వారికి తగిన విధంగా ఉపాధి అవకాశాలు కల్పించి అండగా ఉండేందుకు రాచకొండ కమిషనరేట్ చేసిన కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ జాయింట్ కమిషనర్ సత్యనారాయణ, డిసిపి సాయి శ్రీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నా



# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలి
- భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి
- వార్డు అధికారులతో ప్రత్యేక సమావేశం

**పటాన్ చెరు,విశాలభారతి:** ప్రజలు తెలిపే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అధికారులను సూచించారు. మంగళవారం డివిజన్ వాడి కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు మాట్లాడుతూ వార్డ్ కార్యాలయంలో అన్ని శాఖల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. సిటిజన్ చార్టర్ కు అనుగుణంగా సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. గత జూలై నెలలో డ్రైనేజీ, చెట్లు కత్తరించడం, స్ట్రీట్ లైట్స్ సమస్యలు వార్డు కార్యాలయానికి వచ్చిన 72 ఫిర్యాదులలో 71, ఆన్లైన్ లో వచ్చినవి 63లో 57 సమస్యలను పరిష్కరించడం జరిగిందని వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమేష్ కుమార్ తెలిపారు. రోజువారీ సమస్యలను రికార్డులు పరిశీలించి వాటిని వీలైనంత త్వరగా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సింధు కోరారు. అనంతరం డివిజన్ పరిధిలో గల మ్యాక్ సొసైటీ కాలనీ సొసైటీ డైరెక్టర్లతో కలిసి పలు ససమ్యల పై చర్చించారు. కార్యక్రమంలో వార్డు ఏఒ రమేష్ కుమార్, వార్డు ఇంజనీర్ చంద్రశేఖర్, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన బిజెపి శ్రేణులు

**దేవరుప్పుల విశాల భారతి:** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గత 27 రోజుల నుంచి నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ గౌడ్ సారథ్యంలో వెళ్లి సంఘీభావం తెలపారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దగాని సోమయ్య మాట్లాడుతూ గత 27 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె నిర్వహిస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉందని ఒక పక్క భారత ప్రధాని నరేంద్ర మోడీ కార్మికులు చేసిన సేవలకు సూచికంగా వారి యొక్క కాళ్లు కడిగి వారిని ప్రోత్సహిస్తుంటే ఇక్కడ ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వారి యొక్క న్యాయమైన డిమాండ్ పట్టించుకోకపోవడం దురదృష్టకరమని, కార్మికులకు గౌరవ వేతనం పెంచాలని, మల్టీపర్స్ విధానాన్ని తొలగించాలని. కార్మికులు పనిచేస్తున్న సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే పది లక్షల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన కుమార్, జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పెద్దగౌని రాజు,గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు బస్వ రామచంద్రు,జిల్లా అధ్యక్షడు బత్తిని వెంకన్న,గొడిశాల సోమయ్య,కారుపోతుల శంకర్, తదితర గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# స్వంత మండల ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే రేగా

**చందా సంతోష్ కుమార్**

**కరకగూడెం, విశాల భారతి :** కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండలంలో వరద ముంపు ప్రాంతాలను టిపిసిసి సభ్యులు చందా సంతోష్ కుమార్ మంగళవారం పరిశీలించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావు స్వంత మండల ప్రజలను పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు. వర్షాల వలన వరదలు వచ్చి దెబ్బతిన్న ప్రధాన రహదారిలోని కరకగూడెం చిరుమల్ల గ్రామాల మధ్యలో ఉన్న పెద్ద వాగు బ్రిడ్జి ఇరువైపులా తెగిపోయి వారం రోజులుగా రాకపోకలు ఆగిపోయిన ఇప్పటివరకు దీనికి అతిగతి లేదని,దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రధాన రహదారిపై ఆధారపడి ఉన్న రెండు గ్రామపంచాయతీలలోని సుమారు 8 గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఇబ్బంది పడుతున్న కనీసం తాత్కాలికంగా రోడ్డు నిర్మాణం చేసే పరిస్థితి లేదన్నారు. దమ్మున్న నాయకుడు అని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావు గత సంవత్సరంలో వరదలు వచ్చి చిరుమళ్ళ నుంచి ఐలాపురం వెళ్లే రహదారి తెగిపోయిన ఇప్పటివరకు దాన్ని మరమ్మత్తు చేయించలేకపోయారని వారు ఎద్దేవ చేశారు. వరదలు వచ్చి ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావు రోడ్ షోలకు మాత్రమే పరిమితం అయ్యారు తప్ప ప్రజలను పట్టించుకునే స్థితిలో లేరన్నారు. వరద బాధితులకు నష్టపరిహారం తక్షణ సహాయం అందించాలని, తెగిపోయినటువంటి బ్రిడ్జిలు,రోడ్లు, చెరువులను వెంటనే మరమ్మతులు చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు , మండల నాయకులు ఎర్ర సురేష్ యువజన నాయకులు వజ్జా మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







## భారీ సెట్‌లో 'భగవంత్' కేసరి పాట చిత్రీకరణ

నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడిల క్రేజీ ప్రాజెక్ట్' భగవంత్ కేసరి'. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది విడుదలైయ్యే భారీ అంచనాల సినిమాలలో ఒకటి. ప్రస్తుతం 'భగవంత్ కేసరి' షూటింగ్ హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సిలో వేసిన భారీ సెట్‌లో జరుగుతోంది. బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, శ్రీలీల ప్రధాన తారాగణంపై ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ప్రధాన తారాగణం అంతా కనిపించబోయే ఈ పాటను బిగ్ స్క్రీన్స్ పై చూడటం కన్నుల పండువగా ఉంటుంది. 'భగవంత్ కేసరి' యునిక్ కాన్సెప్ట్ తో హై యాక్షన్ గా వుంటుంది. బాలకృష్ణ మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో అనిల్ రావిపూడి ప్రజంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బాలకృష్ణ పవర్ ఫుల్ ప్రజన్స్, తెలంగాణ యాసలో డైలాగ్‌లని చెప్పడం ఎంతగానో అలరించింది. దసరా కానుకగా అక్టోబర్ 19న భగవంత్ కేసరి విడుదల కానుంది.



## సెట్స్ లో మృణాల్ బర్త్ డే వేడుక

గీత గోవిందం వంటి బ్లాక్ బస్టర్ సినిమాను అందించిన విజయ్ దేవరకొండ, పరుశురాం కాంబో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న సంగతి తెలిసిందే. విజయ్ దేవరకొండ హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా పరుశురాం తెరకెక్కిస్తున్న మూవీని దిల్ రాజు నిర్మిస్తున్నారు. విజయ్ దేవరకొండ (VD13) పదమూడో చిత్రంగా, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో (SVC54) 54వ సినిమాగా ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతోంది. ఈ మధ్యే మూవీని అధికారికంగా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దిల్ రాజు, శిరీష్ వంటి వారు ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర బ్యానర్ మీద నిర్మిస్తుండగా.. వాసు వర్మ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాతోనే దిల్ రాజు, శిరీష్‌లో వాసు వర్మ చేతులు కలిపారు. ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. నేడు (ఆగస్ట్ 1) ఆమె పుట్టిన రోజు. ఈ సందర్భంగా సెట్ లో ఆమె బర్త్ డేను గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేసింది చిత్రయూనిట్. సెట్ లో ఆమె చేత కేక్ కట్ చేయించారు. అనంతరం ఫోటోలకు పోజులు ఇచ్చారు.



## ఎన్టీఆర్ తర్వాత చరణ్‌తో ఖాయమేనా ?

తనదైన అందం ప్రతిభతో ఆకట్టుకుంటున్న జాన్వీ కపూర్ సోషల్ మీడియాల్లో అసాధారణ ఫాలోవర్లతో భారతదేశంలో పాపులర్ సెలబ్రిటీగా గుర్తింపు తెచ్చుకుంది. అయినా కానీ తనకు తగినంత ప్రచారం లభించడం లేదని జాన్వీ భయపడుతోందని తెలిసింది. మంచి PRని నిర్వహించడంలో తాను ఎల్లపుడూ పూర్ అని సదరు యువనాయిక అంగీకరించింది. నెట్‌ఫ్లిక్స్‌లో జాన్వీ కపూర్ నటించిన 'బవాల్' సానుకూల సమీక్షలను అందుకుంది. అయితే సెల్ఫ్ ప్రమోషన్ విషయంలో తాను వెనుకబడిపోతున్నానని జాన్వీ అభిప్రాయపడింది. తాను స్వయం ప్రచారం చేసుకోకపోవడంతో తనను లేదా తన ప్రదర్శనలను ఎవరూ గమనించరని భయపడుతున్నట్లు కూడా జాన్వీ పేర్కొంది. సినీ పరిశ్రమ ప్రజా సంబంధాలు సహా దూకుడైన ప్రమోషన్‌ను నమ్ముతుంది. అయినా కానీ "చేసిన పని తనకు తానుగా మాట్లాడాలి" అనే సామెతను తాను ఎప్పుడూ నమ్ముతానని యువనాయిక పేర్కొంది ప్రస్తుతం ఎన్టీఆర్ సరసన 'దేవర' చిత్రంలో నటిస్తున్న ఈ బ్యూటీ టాలీవుడ్ లో దూసుకెళుతుందని భావిస్తే అది ఏమంత సులువుకాదని అర్థమవుతోంది. తదుపరి రామ్ చరణ్ సరసన బుచ్చిబాబు సనా దర్శకత్వంలో జాన్వీ నటిస్తుందని ప్రచారమైంది. ఈ సినిమా కోసం చర్చలు జరుపుతోందన్న టాక్ ఉంది. కానీ దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఎన్టీఆర్ దేవరతో జాన్వీ కపూర్ తెలుగు తెరకు పరిచయమవుతోంది. వెనువెంటనే రామ్ చరణ్ సినిమాని ఆమె దక్కించుకుంటే టాలీవుడ్ లో వెనుదిరిగి చూసే పరిస్థితి ఉండదు. జాన్వీ చివరిసారిగా వరుణ్ ధావన్‌తో కలిసి OTT విడుదలైన 'బవాల్'లో కనిపించింది. ప్రస్తుతానికి తెలుగు చిత్రసీమ సహా దక్షిణాదిన తనని తాను ప్రమోట్ చేసుకునేందుకు జాన్వీ ప్రయత్నిస్తోంది. తనకు పీఆర్ కమ్యూనికేషన్ సరిగా లేనందున రేసులో వెనకబడ్డానని ఫీలవుతోంది. ఆ గ్యాప్ ని ఎలా ఫిల్ చేస్తుందో చూడాలి.



## 'హాయ్ నాన్న' అంటున్న మృణాల్




నేచురల్ స్టార్ నాని, నూతన దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వంలో చేస్తున్న కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. ఈ చిత్రం గ్లింప్స్ కి అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. టీజర్ చివరలో మృణాల్ ఠాకూర్ నానిని 'హాయ్ నాన్నా' అని పిలవడం క్యూరియాసిటీని పెంచింది. గ్లింప్స్ సీక్వెన్స్ చూడడానికి అందంగా ఉండటంతో పాటు సినిమాలో వారి రిలేషన్ గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తిని రేకెత్తించింది. మృణాల్ ఠాకూర్ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. మృణాల్ కర్షణీయమైన చిరునవ్వుతో కనిపించగా, నాని బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించారు. చెవిపోగులు, ముక్కుపుడక ధరించింది మోడిష్ లుక్ లో ఆకట్టుకున్నారు మృణాల్. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తున్నారు.

## 'కోట బొమ్మాళి P.S' పేరుతో ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్




తెలుగు ప్రేక్షకులకు వినోదభరితమైన కంటెంట్‌ని అందించే కొన్ని నిర్మాణ సంస్థల్లో GA 2 పిక్చర్స్ ఒకటి. ఈ ప్రతిష్టాత్మకమైన ప్రొడక్షన్ ప్రొడక్షన్ హౌస్ ఇదివరకే "భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతి రోజు పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్" వంటి బ్లాక్‌బస్టర్‌లను అందించారు. ఇప్పుడు ఈ ప్రొడక్షన్ హౌస్ నుండి ప్రొడక్షన్ నెం.8 గా "కోట బొమ్మాళి P.S" అనే సినిమా రానుంది. ఇది రాజకీయాలు మరియు పోలీసుల మధ్యజరిగే పరిణామాలు ఉన్న కథ. నిర్మాతలు బన్నీ వాస్ మరియు విద్యా కొప్పినీడికి కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలను నిర్మించడంలో ఇదివరకే మంచి అనుభవం ఉంది. ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకులు కూడా అదే అంచనా వేస్తున్నారు. ప్రొడక్షన్ నంబర్ 8 చాలా రోజులు క్రితం స్టార్ట్ అయింది. ఇప్పటికే విడుదలైన ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్ పోస్టర్‌లు ప్రేక్షకుల క్యూరియాసిటీని పెంచాయి. ఇప్పుడు ఈరోజు ఈ చిత్రానికి సంబంధించిన పవర్‌ఫుల్ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను మేకర్స్ ప్రకటించారు. చిత్రం కోసం "కోట బొమ్మాళి పి.ఎస్" అనే ఆసక్తిని రేకెత్తించే టైటిల్‌ని లాక్ చేసి, శ్రీకాంత్, రాహుల్ విజయ్ మరియు శివానీ రాజశేఖర్‌లను పోస్టర్ లో రివీల్ చేసారు. మోషన్ పోస్టర్ క్రియేటివ్‌గా రూపొందించబడింది. చిత్రం యొక్క ఆకట్టుకునే కథను సూచిస్తుంది. ఇది "పరారీలో కోట బొమ్మాళి పోలీసులు" అనే టెక్స్ట్‌తో ఫ్లైయర్‌తో ప్రారంభమవుతుంది మరియు రాజకీయాలు మరియు పోలీసు బలగాలకు సంబంధించిన తుపాకులు, బ్యాలెట్ పేపర్లు, కరపత్రాలు మరియు మరెన్నో అంశాలను చూపించి, టైటిల్‌ను రివీల్ చేసారు. టైటిల్, ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్నాయి.

## ఆగస్ట్ 3న 'స్కంద' ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియో



బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను మరియు ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ ఎవెయిటింగ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్కంద' టైటిల్ గ్లిమ్స్ సూపర్ రెస్పాన్స్ తో సోషల్ మీడియా లో దూసుకు వెళ్ళింది. ది ఎటాకర్ అనేది సినిమా ట్యాగ్‌లైన్ మరియు బోయపాటి శ్రీను,,రామ్ ని మునుపెన్నడూ చూడని మాస్ అవతార్ లో చూపించాడు. ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి సింగిల్ "నీ చుట్టు చుట్టు" ప్రోమో ఆగస్టు 1వ తేదీన ఉదయం 10:26 గంటలకు విడుదలైంది. ఈ డ్యాన్స్ నంబర్ ఫుల్ లిరికల్ వీడియో ఆగస్టు 3న ఉదయం 9:26 గంటలకు విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. రామ్ మందపాటి గడ్డంతో మాస్ గా కనిపిస్తుండగా, శ్రీలీల మెరిసే వేషధారణలో గ్లామర్‌గా కనిపిస్తుంది. పోస్టర్ సూచించినట్లుగా ఇది ఎనర్జిటిక్ డ్యాన్స్ నంబర్ గా ఉండబోతోంది. ఎస్ ఎస్ థమన్ ఈ సినిమా కోసం ఒక రాకింగ్ ఆల్బమ్ చేశాడు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా స్కంద విడుదలకు సిద్ధమవుతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.